ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -224 | పేజీలు - 11 వెల - 03/- | సోమవారం 24 నవంబర్ 2025



# సాయి మార్గాన నడుద్దాం..!

## పుట్టపర్తిలో ఘనంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

**మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి: సీఎం చంద్రబాబు**

**వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి**

**సత్యసాయి ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, తాగునీటి సేవలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి**

**పుట్టపర్తినవంబర్ 23( రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ఆధ్వర్యంలో అధికారికంగా వేడుకల నిర్వహణ సత్యసాయిబాబా శతజయంత్యుత్సవాలు ఆదివారం పుట్టపర్తిలో ఘనంగా జరిగాయి. ఆయన చూపిన మార్గంలో పయనిద్దామని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, పలువురు ప్రముఖులు పిలుపిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ఉమ్మడిగా నిర్వహించిన ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, మేఘాలయ, ఉత్తరాఖండ్ హైకోర్టుల చీఫ్ జస్టిస్‌లు, రాష్ట్ర మంత్రులు లోకేశ్, సవిత తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు

**: సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి**

**పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య**

**తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు**

## చరిత్ర సృష్టించిన భారత మహిళలు..

**తొలి అంధుల టీ20 ప్రపంచకప్ కైవసం**



**ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం**

**టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా నిలిచిన భారత జట్టు**

**ఫైనల్‌లో 44 పరుగులతో రాణించిన ఖులా షరీర్**

**కొలంబో వేదికగా జరిగిన తుది పోరు**

భారత మహిళల అంధుల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. మొట్టమొదటిసారిగా నిర్వహించిన మహిళల అంధుల టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుని సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కొలంబో వేదికగా జరిగిన ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. టోర్నమెంట్ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా టైటిల్‌ను ముద్దాడింది.ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు నేపాల్ బ్యాటర్లు తడబడ్డారు. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి మిగతా 2లో...

## నేడు ఏలూరుకి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



అమరావతి, **నవంబర్ 23( రిపబ్లిక్ న్యూస్)**
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం ఐ.ఎస్.జగన్నాథపురంలోని నరసింహస్వామి క్షేత్రంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. ఇటీవల ఆలయానికి ప్రభుత్వం మంజూరు చేసిన 30 ఎకరాల భూమి కేటాయింపు పత్రాలను అధికారులకు అందజేసి, అక్కడే అభివృద్ధి పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. అలాగే ఐ.ఎస్.జగన్నాథపురం గ్రామంలో 120 మీటర్ల మేర అభివృద్ధి చేసిన పంచాయతీరాజ్ మ్యాజిక్ డ్రెయిన్‌ను పరిశీలిస్తారు.

## తీవ్ర సంక్షోభంలో రైతులు

**సీఎం చంద్రబాబుపై ఘాటు విమర్శలు చేసిన జగన్**

**పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ**

**దుబారా ఖర్చులకు కోట్లు కేటాయిస్తూ రైతులను విస్మరించారని ఆరోపణ**

**ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ వంటివి నిర్వీర్యం చేశారని ధ్వజం**

**ప్రభుత్వ వైఫల్యాలపై రైతులు కాలర్ పట్టుకునే రోజు వస్తుందని హెచ్చరిక**



అమరావతి, **నవంబర్ 23( రిపబ్లిక్ న్యూస్)**
ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, వారి బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రికార్డు స్థాయిలో పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం కనీసం కన్నెత్తి చూడటం లేదని, ఇది చంద్రబాబు దుర్మార్గ పాలనకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు.మిగతా 2లో...

## ఏఐ సద్వినియోగానికి ప్రపంచ కూటమి అవసరం

**-జి 20 సమ్మిట్ లోప్రధాని నరేంద్ర మోడీ పిలుపు**

**నవంబర్ 23( రిపబ్లిక్ న్యూస్)**
దుర్వినియోగం అరికట్టేందుకు ప్రపంచ కట్టుబాట్ల కూటమి ఏర్పాటు అవసరం అని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు నిచ్చారు. జి 20 సమ్మిట్ లో ఆయన మూడో సెషన్‌లో ఆదివారం టి, వి నూత్న పరిణామాల విషయంపై విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. అత్యంత కీలకమైన సాంకేతిక తు మానవ కేంద్రీకృతం కావాల్సిందే. 2లో...




## నేడు సుప్రీంకోర్టుకు కొత్త సీజే...

**భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్**

**సోమవారం బాధ్యతలు స్వీకరించనున్న నూతన సీజేఐ**

**2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగింపు**



## గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు

### డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

**హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాట్లను సమీక్షించిన సీఎం రేవంత్**

**అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం**

**సదస్సులో 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్ విడుదల**



**హైదరాబాద్ నవంబర్ 23( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ సదస్సు వేదికను ఆయన సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. సదస్సు ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలోమిగతా 2లో...

## నేనూ రైతుబిడ్డనే


### మీకు అండగా ఉంటా.. అన్నదాతలకు చంద్రబాబు లేఖ

**నేటి నుంచి 'రైతన్నా.. మీ కోసం'**

**లాభసాటి సాగుకు పంచసూత్రాలపై అవగాహన**

**అన్నదాతల ఇళ్లకు ప్రజాప్రతినిధులు, అధికారులు**

**టెక్నాలజీ తోడైతే రైతుకు తిరుగుండదు: సీఎం**



అమరావతి, **నవంబర్ 23( రిపబ్లిక్ న్యూస్)**
పంచ సూత్రాలతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వం సోమవారం నుంచి చేపడుతోంది. వారం రోజులు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు అన్నదాతల ఇళ్లకే రానున్నారు.
మిగతా 2లో...

# సాయి మార్గాన నడుద్దాం..!

(మొదటి పేజీ తరువాయి)

దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. మంగళవాయిద్యాలు, భజనలు, సాయినామ జపంతో పుట్టపర్తి మార్మోగింది.

భగవాన్ సత్యసాయి 1926 నవంబరు 23న ఒక లక్ష్యం కోసం ఈ పుణ్యభూమిలో అవతరించిన మహోన్నత వ్యక్తి అని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ పవిత్ర నేలపై 86 ఏళ్లపాటు తన జీవన ప్రయాణాన్ని సాగించిన బాబా, తన బోధనలను ప్రపంచానికి అందించారన్నారు. భక్తులకు జ్ఞానాన్ని బోధించి, సన్మార్గం చూపారని కొనియాడారు. సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో ఆయన ప్రసంగించారు. మానవ రూపంలో మనం చూసిన దైవమే బాబా అని కొనియాడారు. 'సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తి మార్గంతో కోట్ల మంది జీవితాలను బాబా ప్రభావితం చేశారు. ఎనిమిదేళ్ల వయసు నుంచే దైవచింతన కలిగి భిన్నంగా వ్యవహరించారు. 1940 మే 23న సత్యసాయి వయసు 14 ఏళ్లు. అప్పుడే ఆయన సత్యనారాయణరాజు నుంచి సత్యసాయిగా సాక్షాత్కరించారు. అవతరించడానికి ఈ పుణ్యభూమిని ఎంచుకున్నారు. చిత్రావతి నది ఒడ్డున పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్వానికి నిలయంగా మార్చారు. లవ్ ఆల్-సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్-హర్ట్ నెవర్ అని బోధించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస సిద్ధాంతాలతో నూతనాధ్యాయం ప్రారంభించారు.

విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని ఆయన కోరుకున్నారు. భగవాన్ మనో దర్శనం ద్వారా దేశ, విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారు. ఎవరూ పిలవకున్నా.. వారంతటవారే వచ్చి ఆయన సిద్ధాంతాన్ని పాటించారు. డబ్బు, పదవి, పేరు ఉన్నా.. ఎక్కడా లేని ప్రశాంతత పుట్టపర్తిలో పొందారు. బాబా లేకపోయినా ఆయన నింపిన స్ఫూర్తి ఉంది. శతజయంతితోపాటు ఈ రోజుకు మరో విశిష్ఠత ఉంది. ప్రశాంతి నిలయాన్ని నిర్మించి 75 ఏళ్లయింది. ఇది ఆధ్యాత్మిక సంబరాలకు వేదికైంది. భక్తుల బాధలు, కష్టాలకు పరిష్కారం చూపే నిలయంగా మారింది. ప్రశాంతి నిలయం ఒక ఎనర్జీ సెంటర్' అని అన్నారు.



### సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం

మానవ సేవే.. మాధవ సేవగా భావించే బాబా.. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ద్వారా సేవలను మరింత విస్తరించారని చంద్రబాబు చెప్పారు. విద్య నుంచి వైద్యం వరకు, తాగునీటి నుంచి మానసిక సంతృప్తి వరకూ అందరికీ అన్నీ దక్కేలా చేశారని.. 1960లో ఆయన స్థాపించిన సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం వచ్చిందని తెలిపారు. 'ట్రస్టు ద్వారా దేశ, విదేశాల్లో అనేక సేవలు అందుతున్నాయి. 140 దేశాల్లోని 2 వేల కేంద్రాలకు ఇది విస్తరించిందంటే బాబా సేవలు ఏ పాటివో అర్థం చేసుకోవచ్చు. ఈ రోజుకు కూడా 7.50 లక్షల మంది సేవాదళ్ సభ్యులు ఉన్నందుకు గర్వపడుతున్నాను. 102 సత్యసాయి పాఠశాలల్లో 60 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. రూ.550 కోట్లతో ఏపీ, తెలంగాణ, తమిళనాడుల్లోని 1,600 గ్రామాల్లో 30 లక్షల మందికిపైగా ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారు. చెన్నై తాగునీటి పథకం ఆధునికీకరణకు సత్యసాయి రూ.250 కోట్లు ఖర్చు పెట్టారు. ఆయన సేవలను చాటేందుకు రాష్ట్రప్రభుత్వం అధికారికంగా శతజయంత్యుత్సవాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అభినందిస్తున్నాను' అని తెలిపారు. సత్యసాయి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాబా ఇక్కడకు రప్పించారని, వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నానన్నారు. మనది వసుధైక కుటుంబం.. ఇది భారతీయులకు మూలం.. సత్యసాయి బోధనల ద్వారా దీనిని నిలబెట్టుకుందామని భక్తులకు పిలుపిచ్చారు.

## ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు

### : సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి

'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు.

పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు.

సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

# తీవ్ర సంక్షోభంలో రైతులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తమ పంటలను తామే ట్రాక్టర్లతో దున్నేసుకునే దయనీయ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ మేరకు జగన్ ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. "చంద్రబాబు గారూ, మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటి మీద చొక్కా కూడా లేకుండా చేసి, ఇప్పుడు మళ్లీ వారి కాలర్ ఎగరేసేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటు. రైతుల కష్టాలు, కన్నీళ్లు కనిపించకుండా చేసేందుకే 'రైతన్నా.. మీకోసం' పేరుతో డైవర్షన్ పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు. గత 18 నెలల కాలంలో మీరు రైతుల కోసం ఎక్కడ, ఎప్పుడు నిలబడ్డారో చెప్పాలి" అని జగన్ నిలదీశారు.ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందంటూ జగన్ తీవ్రంగా స్పందించారు. "మీరు తిరగడానికి మూడు విమానాలు, ఆరు హెలికాప్టర్లు, మీ విదేశీ పర్యటనలు, రాజకీయ కక్ష సాధింపు కేసుల కోసం లాయర్లకు, మీ పబ్లిసిటీ పిచ్చికి, మీకు డప్పు కొట్టే ఎల్లో మీడియాకు కోట్లాది రూపాయలు తగలేస్తున్నారు గానీ, రైతులను ఆదుకోవడానికి మాత్రం మీకు మనసు రావడం లేదు" అని ఆయన ఆరోపించారు. పది వేల మందితో టెలికాన్ఫరెన్స్ పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదని, పది మంది కలెక్టర్లకు ఫోన్ చేసి ధరల స్థిరీకరణకు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని ఎందుకు ఆదేశించలేకపోయారని ప్రశ్నించారు. ధాన్యం, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తితో పాటు గతంలో కందులు, మినుములు, మిర్చి, పొగాకు, ఉల్లి, మామిడి వంటి పంటల ధరలు దారుణంగా పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని జగన్ విమర్శించారు. "ఈ 18 నెలల్లో 16 సార్లు ప్రకృతి విపత్తులు వస్తే ఒక్కసారైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? రైతుల పక్షాన మేము పోరాడితే మాపై ఎదురుదాడి చేస్తూ, అన్యాయంగా కేసులు పెడుతున్నారు. మిర్చి, మామిడి రైతుల విషయంలో చేసిన హడావుడి ప్రకటనలు ఆచరణలో ఏమయ్యాయి?" అని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు కల్పించిన భద్రత, భరోసాలను ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని జగన్ ఆరోపించారు. "ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఎప్పుడిస్తారు? ఎన్నికల్లో 'అన్నదాతా సుఖీభవ' కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి, రెండేళ్లకు ఇచ్చింది కేవలం రూ.10 వేలు మాత్రమే. ఆర్బీకేలు, ఇ-క్రాప్, పొలం వద్దే పంట కొనుగోలు వంటి వ్యవస్థలన్నీ నాశనం చేశారు. రైతులు ఎరువుల కోసం బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించే దుస్థితికి తెచ్చారు" అని జగన్ విమర్శించారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ మోసాలను, వంచనను, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, చంద్రబాబు కాలర్‌తో పాటు ఆయన పార్టీ నేతల కాలర్‌ను పట్టుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని జగన్ తీవ్రంగా హెచ్చరించారు.



## చరిత్ర సృష్టించిన భారత మహిళలు..

(మొదటి పేజీ తరువాయి)

నేపాల్ జట్టు 114 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం 115 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు, కేవలం 12.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఖులా షరీర్ 27 బంతుల్లో 4 ఫోర్లతో అజేయంగా 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

నవంబర్ 11న ఢిల్లీలో ప్రారంభమైన ఈ టోర్నీలో భారత్, నేపాల్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, శ్రీలంక, అమెరికా జట్లు పాల్గొన్నాయి. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై 9 వికెట్ల తేడాతో గెలిచి భారత్ ఫైనల్‌కు చేరింది. ఈ చారిత్రక విజయం దేశంలో అంధుల క్రికెట్‌కు మరింత గుర్తింపు, ప్రోత్సాహం లభించడానికి మార్గం సుగమం చేస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

## నేడు సుప్రీంకోర్టుకు కొత్త సీజే...

### భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

భారత న్యాయవ్యవస్థలో ఒక నూతన అధ్యాయానికి తెరలేవనుంది. సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదివారం పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో, ఆయన స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియామకానికి సంబంధించిన ప్రక్రియ అక్టోబర్ 30న పూర్తయింది. ఆయన ఈ పదవిలో 2027 ఫిబ్రవరి 9 వరకు, అంటే సుమారు 15 నెలల పాటు కొనసాగుతారు. తన కెరీర్‌లో అనేక చరిత్రాత్మక, సంచలనాత్మక తీర్పులలో భాగస్వామి అయిన జస్టిస్ సూర్యకాంత్ నియామకంపై న్యాయవర్గాల్లో ఆసక్తి నెలకొంది.

**సాధారణ కుటుంబం నుంచి అత్యున్నత స్థాయికి..!**

జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని హిసార్ జిల్లాకు చెందిన ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. తన న్యాయవాద వృత్తిని హిసార్ జిల్లా కోర్టులోనే ప్రారంభించి, ఆ తర్వాత పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అక్కడి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రాజ్యాంగపరమైన అంశాలు, పౌర స్వేచ్ఛ, ఎన్నికల సంస్కరణలు, లింగ సమానత్వం వంటి అనేక కీలక కేసుల విచారణలో ఆయన తనదైన ముద్ర వేశారు.

# నేనూ రైతుబిడ్డనే

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి రాసిన లేఖను కరపత్రం రూపంలో అందించనున్నారు.

కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి, రైతు సంక్షేమానికి అందిస్తున్న.. ఇకపై చేపట్టనున్న చర్యలను ఆయన అందులో ప్రస్తావించారు. కొత్త ఆలోచనలు పంచుకుంటూ, మార్పునకు నాంది పలకడానికి ప్రభుత్వానికి అన్నదాతలందరూ తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తానూ పాల్గొంటానని సీఎం ప్రకటించిన సంగతి తెలిసిందే. సంక్షిప్తంగా ఆయన లేఖ సారాంశమిదీ..

నేనూ రైతు బిడ్డనే.. రాష్ట్రంలోని ప్రతి కర్షకుడి కష్టం నాకు తెలుసు. మీతో కలిసి నడవడానికి, మీ సమస్యలను పరిష్కరించడానికి, మీకు పూర్తి అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నా. రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూల స్తంభం.. వ్యవసాయ రంగమే. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య రంగాలు రాష్ట్ర జీఎస్‌డీపీలో 35శాతం వరకు వాటా అందిస్తూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తున్నాయి. 2047 నాటికి ప్రజల తలసరి ఆదాయం రూ.55 లక్షలుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగా వ్యవసాయం, అనుబంధ రంగాల్లో సగటున ఏడాదికి 15% వృద్ధి రేటు సాధించాలని నిర్దేశించుకున్నాం. రానున్న ఐదేళ్లలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా.. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం.సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలి. పంటల మార్పిడి పాటించాలి. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి వాటికి మళ్లీ డిమాండ్ వచ్చింది. చిరుధాన్యాల సాగు మరింత పెరగాలి. వాతావరణ మార్పులు తట్టుకునే పరిష్కార మార్గంగా ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున అవలంబించాలి. సాగుకు టెక్నాలజీ తోడైతే మన రైతులకు తిరుగుండదు. అందుకే అగ్రిటెక్‌ను ప్రోత్సహిస్తున్నాం. ప్రతి రైతుకు ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ పథకంలో 'యూనిక్ ఐడీ'ల నమోదుతో పథకాలు వర్తింపజేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ రైతులకు బిందు సేద్యంపై.. గత ప్రభుత్వం రద్దుచేసిన 100శాతం సబ్సిడీని పునరుద్ధరించాం. ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో పదెకరాలలోపు రైతులకు గత ప్రభుత్వం సబ్సిడీ తగ్గిస్తే.. దాన్ని 90 శాతానికి పెంచాం. యంత్రాలు, టెక్నాలజీ వాడకంతో వ్యవసాయంలో పెట్టుబడి వ్యయం తగ్గుతుంది. వ్యక్తిగతంగా రైతులకు యంత్రాలు సరఫరా చేస్తున్నాం. కిసాన్ డ్రోన్ సేవలు అందిస్తోంది.

# ఏఐ సద్వినియోగానికి ప్రపంచ కూటమి అవసరం

(మొదటి పేజీ తరువాయి)

కేవలం ఆ ర్థిక లావాదేవీలతోనే సాగరాదని పిలుపు నిచ్చా రు. ఈ సందర్భంగా ఆయన ఎఐ ఇతర ఐటి వైపరీత్య లక్షణాల ఆటకట్టుకు అత్యవసరంగా గ్లోబ ల్ కూటమి అవసరం అని కోరారు. టెక్నాలజీ విధానాలు కేవలం జాతీయం దేశాల పరిమితం కాకుండా అవి గ్లోబల్ కావల్సి ఉంటుందన్నారు. వినూత్న ఆవిష్కరణలు కేవలం పరిమితం, కొం దరికే సొంతం కాకుండా అవి బహిరంగ టెక్ వ నరుగా మారాల్సి ఉందని కోరారు. ఇప్పటికే త మ దేశం ఈ విస్తృత విధానంతోనే ముందుకు సాగుతోందని వివరించారు. ఇండియన్ టెక్నాల జీ పర్యావరణ వ్యవస్థ దీనిని అనుసంధానం చే సుకుని ఉందని, ఈ క్రమంలో ప్రజలకు బహుళ ప్రయోజనాలు దక్కుతున్నాయని తెలిపారుఅం తరిక్ష రంగం మొదలుకుని ఎఐ వరకూ డిజిటల్ చెల్లింపుల దాకా ఇదే పంథా ఉందన్నారు. డిజిట ల్ పేమెంట్స్‌లో భారత్ గ్లోబల్ స్థాయిలో అగ్రదశలో ఉందని తెలిపారు. ప్రధానమైన ఖనిజాలు, పనివిధానాలు, ఎఐ ఇతర విషయాలలో అందర కి సరైన న్యాయం, భవిత అనే ఇతివృత్తంతో ఈ సెషన్ జరిగింది. ఎఐ రాకను కాదనలేమం అయి తే ఇది మానవాళికి ఉపయుక్తం అంతకు మించి మేలు చేసేదిగా ఉండాల్సిందే. , దుర్వినియోగం అరికట్టాల్సిందే. ఇందుకు అంతా ఏకాభిప్రాయంతో కట్టడికి తగు వ్యవస్థను ఏర్పాటు చేసుకోవల్సి ఉందని తెలిపారు. ఎఐను కొన్ని నిర్దిష్ట మౌ లిక సూత్రాల పరిధిలోనే వాడుకోవల్సి ఉంటుం ది. సమర్థవంతమైన మానవ పర్యవేక్షణ, డిజైన్‌పరంగా సెఫ్టీ, పారదర్శకత, డీప్ ఫేక్, క్రైమ్, ఉగ్రవాద చర్యలలో దీని వాడకం లేకుండా చూడటం వంటివి అత్యవసరం అని పిలుపు నిచ్చారు. అన్నింటికీ మించి ఎఐతో మానవ సమర్థత , ఫలితం పెరగాల్సిందే. మానవ శక్తి ఇనుమడించాల్సిందే అయితే ఎఐని ఏ విధంగా ఏ స్థాయిలో వాడుకోవల్సిందనే తుది నిర్ణయాధికారం మానవుడిదే అయి ఉండాలి. అది కూడా సమగ్ర గ్లోబల్ కట్టుబాట్ల పరిధిలో ఉండాలని స్పష్టం చేశారు. ఇది ఎఐ కాలం ,ఈ క్రమంలో మన దృక్పథంలో మార్పు అవసరం, ఇప్పటి ఉద్యోగాల అవసరం అనే ఆలోచన క్రమేపీ రేపటి సమర్థవంతమైన అవకాశాల దిశకు మారాల్సి ఉంటుందని. ఉద్యోగ నిర్వహణ నుంచి ఉద్యోగ ఉపాధి సృష్టి దశకు దారితీయాల్సిందే అన్నారు.

ఐరాస భద్రతా మండలి సంస్కరణలు ఇప్పుడు అత్యవసరం, ఐచ్ఛికం కావని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. మండలిలో ఇప్పటి భౌగోళిక, సామాజిక ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేర్పులు జరగాల్సిందే అన్నారు. దక్షిణిఫ్రికాలో జి 20 సదస్సు నేపథ్యంలోనే జరిగిన ఇండియా బ్రెజిల్ దక్షిణాఫ్రికా (ఐబిఎస్‌ఎ) దేశాధినేతల సదస్సులో ప్రధాని ప్రసంగించారు. ప్రస్తుత విభజిత, భిన్నాభిప్రాయాల ప్రపంచంలో ఈ వేదిక ప్రత్యామ్నాయ రీతిలో ఐక్యతా, సహకారం, మానవతా సందేశం బలీయంగా విన్పిస్తుందన్నారు. ఈ సదస్సుకు హాజరయిన దక్షిణాఫ్రికా నేత సైరిల్ రమాఫోసా, బ్రెజిల్ అధ్యక్షులు లూలా డా సిల్వాలను ఉద్దేశించి మాట్లాడుతూ ఐబిఎస్‌ఎను మరింతగా వ్యవస్థీకృతం చేయాల్సి ఉందని పిలుపు నిచ్చారు. మూడు సభ్య దేశాల మధ్య మరింత సహకారం అవసరం అన్నారు. భద్రతా మండలి విస్తృతి ద్వారా ప్రపంచానికి సరైన సందేశం వెలువరించాల్సిన అత్యవసర పరిస్థితి ఉందని ఈ నేపథ్యంలో ఆయన భారత్‌కు మండలిలో చోటు గురించి పరోక్షంగా తమ వాదన విన్పించారు. అంతకు ముందు ప్రధాని మోడీ దక్షిణాఫ్రికా నేత సైరిల్‌తో విడిగా సమావేశం అయ్యారు. భారత్ దక్షిణాఫ్రికా మధ్య స్నేహ బంధాలను పలు కీలక రంగాలలో మరింత పటిష్టం చేసుకోవల్సి ఉందని తెలిపారు. ఇందుకు దక్షిణాఫ్రికా నేత సానుకూలంగా స్పందించారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని, ఏ లోటూ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ సదస్సుకు వివిధ దేశాల రాయబారులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతినిధులు హాజరవుతున్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లు అత్యంత కట్టుదిట్టంగా ఉండాలని, పాసులు లేనివారిని ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించవద్దని సీఎం సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం విశాలమైన ఏర్పాట్లు చేయాలని పోలీసులకు దిశానిర్దేశం చేశారు. భద్రతా సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు కూడా తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ సదస్సును ఓ పండుగలా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రభుత్వ విజయాలను ప్రదర్శించేందుకు ఫ్యూచర్ సిటీలో భారీ వేదికను ఏర్పాటు చేయాలన్నారు. సదస్సు మొదటి రోజు (డిసెంబర్ 8న) ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తామని, రెండో రోజు (డిసెంబర్ 9న) తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలతో కూడిన 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేస్తామని తెలిపారు.ఈ సదస్సు ద్వారా ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఆ దిశగా ఈ సదస్సు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు.

# అధికారులు కొత్త నైపుణ్యాలను పెంచుకోవాలి

## భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ -వికసిప్ భారత్ నిర్మాణంలో పౌర సేవకుల కీలకపాత్ర : ఉపరాష్ట్రపతి

### ఒక మైలురాయి సంస్కరణ జీఎస్టీ: ఉపరాష్ట్రపతి -పన్ను ఎదవేతదారులను అరికట్టాలి

**శ్రీ సత్య సాయి ప్రతినిధి, నవంబర్ 23,(రిపబ్లిక్ న్యూస్):** నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు, మాదకద్రవ్యాలు నాసిన్ లో వివిధ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీల ఇంటరాక్షన్ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పాల్గొన్నారు. ఆదివారం భారతదేశ కస్టమ్స్, జిఎస్టి పరిపాలనకు సామర్థ్య నిర్మాణానికి కేంద్రంగా నాసిన్ ఒక ప్రముఖ సంస్థగా అవతరించిందని భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పేర్కొన్నారు. 2024లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలసముద్రంలో కొత్తగా నిర్మించిన నాసిన్ ప్రాంగణాన్ని ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా

శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రం వద్దనున్న నాసిన్ కేంద్రంలో ఆదివారం ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ (ఐఏఎస్), ఇండియన్ పోలీస్ సర్వీసెస్ (ఐపీఎస్), ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ (ఐఎఫ్ఎస్), తదితర 9 రకాల సివిల్ సర్వీసెస్ అధికారులతో భారత ఉప రాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇంటరాక్షన్ నిర్వహించారు. కార్యక్రమంలో నాసిన్ కేంద్రం డైరెక్టర్ జనరల్ ఏ.సుబ్రమణ్యం, ప్రిన్సిపాల్ అడిషినల్ డైరెక్టర్ జనరల్ (ఎడిజి) పెరియు ఉమాశంకర్, అడిషినల్ డైరెక్టర్ జనరల్స్ హారతి సక్సేనా, డా.స్టీఫెన్.ఎల్, రాష్ట్ర ప్రభుత్వ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్ టైల్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సిసోడియా, సివిల్ సర్వీసెస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు



#### ప్రొబేషనర్ల అపారమైన కృషి

ఈ సందర్భంగా భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ మాట్లాడుతూ అఖిల భారత సేవల పితామహుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని దేశం జరుపుకుంటున్నందున ప్రత్యేక ప్రాముఖ్యతను ఆయన తెలియజేశారు. సర్దార్ పటేల్ దార్శనిక నాయకత్వం వలసరాజ్యాల భారతదేశాన్ని బలమైన, విక్షిత్, ఆత్మనిర్భర్ భారత్‌గా మార్చడానికి పునాది వేసిందని ఆయనన్నారు. 2026లో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఉపరాష్ట్రపతి ప్రశంసించారు. దీనిని పౌర సేవల నియామకంలో "యోగ్యత, సమగ్రత, న్యాయానికి సంరక్షకుడు"గా అభివర్ణించారు. సమ్మిళిత అభివృద్ధి అవసరాన్ని ఉపరాష్ట్రపతి నొక్కి చెప్పారు. సంపద సృష్టి, సంపద పంపిణీ రెండూ సమానంగా ముఖ్యమైనవని ఆయనన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంపద సృష్టి, జాతీయ పురోగతి కోసం సంపద పంపిణీ రెండింటిపై బలమైన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఉపరాష్ట్రపతి జీఎస్టీ ని దేశ పరోక్ష పన్ను వ్యవస్థను క్రమబద్ధీకరించిన ఒక మైలురాయి సంస్కరణగా అభివర్ణించారు. పన్ను ఎగవేతదారులను అరికట్టాలి, శిక్షించాలని ఆయన నొక్కి చెప్పారు. సమాజం, దేశం యొక్క శ్రేయోభిలాష కోసం చట్టాలు రూపొందించబడతాయని ఆయనన్నారు. భూమి యొక్క చట్టాన్ని అమలు చేయాలి, ఈ బాధ్యత అధికారుల చేతుల్లో ఉందన్నారు. వీక్షిత్ భారత్ 2047 దార్శనికతను సాకారం చేసుకోవడంలో పౌర సేవకుల పాత్ర గురించి మాట్లాడుతూ, దేశ అభివృద్ధి ప్రయాణం చివరి మైలు డెలివరీ మరియు సమ్మిళిత వృద్ధి చుట్టూ కేంద్రీకృతమై ఉందన్నారు. సంస్థలు, దేశాలు సమిష్టి కృషి ద్వారా నిర్మించబడతాయని పేర్కొంటూ, వ్యక్తిగత శ్రేష్ఠత కంటే జట్టు శ్రేష్ఠతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రొబేషనర్లను ప్రోత్సహించారు. ప్రపంచం వేగంగా మారుతోందని, సాంకేతికత ప్రతిరోజూ అభివృద్ధి చెందుతుందని, అందువల్ల అధికారులు కొత్త అవసరాలను తీర్చడానికి తమను తాము నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. మెరుగైన పారదర్శకత, పాలన కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, మెషిన్ లెర్నింగ్, బ్లాక్‌చెయిన్ వంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించాలని ఆయన అధికారులను ప్రోత్సహించారు. ఎప్పుడైనా, ఎక్కడైనా సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఐ జి ఓ టి కర్మయోగిని "అద్భుతమైన వేదిక"గా ఆయన పేర్కొన్నారు. దాదాపు 12 లక్షల మంది యూపీఎస్ అభ్యర్థులలో, ప్రతి సంవత్సరం కేవలం 1,000 మందిని మాత్రమే ఎంపిక చేస్తున్నారని పేర్కొంటూ, ప్రొబేషనర్ల





అపారమైన కృషిని గుర్తించారు. 140 కోట్ల మందిలో, వారు ఇప్పుడు సమాజంలో అర్థవంతమైన మార్పు తీసుకురావడానికి అరుదైన అవకాశాన్ని కలిగి ఉన్నారని ఆయనన్నారు. "గొప్ప శక్తితో గొప్ప బాధ్యత వస్తుంది" అని ఆయన వారికి గుర్తు చేస్తూ, ఈ అవకాశాన్ని దేశ సేవలో ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హెచ్ ఆర్ డి, ఐ టి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, ఆర్ టి జి మంత్రి, నారా లోకేష్, భారత ఉపరాష్ట్రపతి కార్యదర్శి అమిత్ ఖరే, డైరెక్టర్ జనరల్, నాసిన్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.





---

## సత్యసాయి బాబా సేవలు చిరస్మరణీయం

### మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం కార్పొరేషన్, నవంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):** భగవాన్ సత్యసాయి బాబా సేవలు,బోధనలు చిరస్మరణీయమని మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు.మేయర్ మహమ్మద్ వసీం తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం భగవాన్ శ్రీసత్య సాయిబాబా 100వ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ సత్యసాయి బాబా సమాజానికి చేసిన సేవలను గుర్తించుకోవాలని, ఆయన జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని సేవా భావంతో మెలగాలన్నారు.తన బోధనలతో అనంతపురం జిల్లా ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు కల్పించారని కొనియాడారు.జిల్లా ప్రజల దాహార్తిని తీర్చడమే కాకుండా విద్య,వైద్య సేవలు అందించారని కొనియాడారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, కమల్ భూషణ్,ఇషాక్,రహంతుల్లా మాజీ వక్స్ బోర్డ్ అధ్యక్షులు కాగజ్ ఘర్ రిజ్వాన్,వైసీపీ నాయకులు కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు

## సంప్రదాయ కళలను పరిరక్షించుకోవాలి

### - కర్ణాటక మాజీ న్యాయమూర్తి వీరప్పన్





**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 23,(రిపబ్లిక్ న్యూస్):** సంప్రదాయ కలలను పరిరక్షించుకోవాలని కర్ణాటక మాజీ న్యాయమూర్తి వీరప్పన్ పేర్కొన్నారు. రాప్తాడు మండలంలోని హంపాపురం మౌనగిరి క్షేత్రాన్ని ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఓం సంగీత నృత్య కోలాట శిక్షణా సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ దేవరకొండ కౌసల్య బృందం సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కర్ణాటక హైకోర్టు మాజీ న్యాయాధికారి వీరప్పన్ మాట్లాడుతూ సంప్రదాయ కలలను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్నప్పటి నుంచే సంప్రదాయ కలపట్ల ఆకర్షితల ఏవిధంగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. భరతనాట్యం కోలాటం కూచిపూడిలో ప్రతిభ చూపిన కళాకారులను ఆయన ఈ సందర్భంగా సన్మానించారు మోమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహక ఈశ్వరయ్య మధు, గురు సాయి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సమాచార మంత్రి లోకనాథన్ మురుగన్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

### బాబా శత జయంతి వేడుకలకు విచ్చేసిన ప్రముఖులకు ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపిన పల్లె సింధూర రెడ్డి



**శ్రీ సత్యసాయి పుట్టపర్తి, నవంబర్ 23,(రిపబ్లిక్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి పుట్టపర్తికి విచ్చేసిన కేంద్ర సమాచార, ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి లోకనాథన్ మురుగన్ కు ఘనంగా స్వాగతం పలికిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపి స్టేట్ జనరల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా బిజెపి నాయకులు లాయర్ హరికృష్ణ, జ్యోతి ప్రసాద్ లు .ప్రశాంతి నిలయంలోని సత్యసాయిబాబా మహాసమాధుని దర్శించుకున్నారు. కేంద్ర మంత్రి లోకనాథ్ మురుగన్ , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి,లాయర్ హరికృష్ణ, జ్యోతి ప్రసాద్,గుడిసె దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

#### ఈ వేడుకల్లో పాలుపంచుకోవడం నా పూర్వజన్మ సుకృతం -పల్లె సింధూర రెడ్డి

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతోత్సవాలకు విచ్చేసిన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, ప్రధాన న్యాయమూర్తులు, గవర్నర్లు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు తెలంగాణ మహారాష్ట్ర ముఖ్యమంత్రులు, మంత్రులకు ప్రముఖులకు సత్యసాయి భక్తులందరికీ పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాబా 100 వ జయంతి వేడుకలను ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ ఈ వేడుకల్లో పాలుపంచుకోవడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. సత్య సాయి బాబా చూపిన మానవసేవయే... మాధవసేవ అనే మార్గంలో పయనిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి నా శాయ శక్తుల భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో ముందుకు వెళ్తానని తెలిపారు. సత్య సాయి బాబా 100 వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగలు నిర్వహించాలని నియోజకవర్గం ప్రజలు సత్యసాయి భక్తుల విన్నపం మేరకు రాష్ట్ర అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో బాబా వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చి అధికారికంగా ఈ వేడుకలు ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. బాబా ఆశీస్సులతో ఈ శత జయంతి వేడుకలు అత్యంత దిగ్విజయంగా నిర్వహించేలా కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు,మంత్రులు ,రాష్ట్ర యంత్రాంగం ఇక్కడికి విచ్చేసి సత్యసాయి ట్రస్ట్ సహకారంతో,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ వారి నాయకత్వంలో జిల్లా అన్ని శాఖల అధికారులు ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సత్య సాయి బాబా 100 వ జయంతొత్సావాలను రాష్ట్ర పండుగగా గుర్తించి నవంబర్ 18 నుంచి 23 వరకు జరిగే బాబా వేడుకలకు కోట్లాదిమంది సాయి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసే విధంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా రాష్ట్ర అధికార యంత్రంగానికి చక్కని దిశ నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,యువ నేత రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు యావత్ యంత్రాంగం ఇక్కడ ఎంతో ప్రతిష్టాత్మకంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించి ఎంతో ప్రశాంతంగా బాబా వేడుకలను దిగ్విజయంగా ముగించినందుకు ఈ పుణ్యక్షేత్రమైన పుట్టపర్తి పుణ్యభూమికి మహిళా శాసన సభ్యురాలుగా ప్రాతినిత్యం వహిస్తున్నందుకు ఒక సాయి భక్తురాలుగా ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొంటూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఈ వేడుకలకు దేశ విదేశాల నుంచే కాకుండా ఎంతో మంది ప్రముఖులు మన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రధాన న్యాయమూర్తులు ఎన్వీ రమణ ,సుబ్రమణ్యం, ఇతర న్యాయమూర్తులు,త్రిపుర, ఒడిస్సా గవర్నర్లు ఇంద్రసేనారెడ్డి కంభంపాటి హరిబాబు ,ఏపీ,తెలంగాణ,మహారాష్ట్ర ముఖ్యమంత్రులు చంద్రబాబు ,రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఫడ్నవీస్, తమిళనాడు ,కేరళ ,కర్ణాటక తెలంగాణ ఏపీకి చెందిన మంత్రులు , ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులందరికీ మరియు సాయి భక్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



#### సత్యసాయి వేడుకలు దిగ్విజయం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన మీడియా ప్రతినిధులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు

సత్యసాయి జిల్లా పుట్టపర్తి పుణ్యకేత్రం పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చేసిన సేవలతో పాటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం కార్యక్రమాలు అభివృద్ధి పనులను పత్రికా, ప్రసార మాధ్యమాల ప్రభుత్వానికి, ప్రజల్లోకి తీసుకెళ్లిన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా కుటుంబ సభ్యులందరికీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరి ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సత్యసాయి బాబా ఆశీస్సులతో తనను ముందుకు నడిపించేలా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ఉమ్మడి అనంత ,సత్యసాయి పుట్టపర్తి జిల్లాల ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిదులందరకీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచమే మన పాఠశాల అని సత్యసాయి బాబా విశ్వసించారు

- మానవ సేవే మాధవ సేవ":-బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్
- అఖిల భారత ప్రాచీనత తెలుగు జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు

**పాములపాడు నవంబర్ 23 రిపబ్లిక్ న్యూస్:-**
సత్య సాయి బాబా తన జీవిత సందేశంగా "మానవ సేవే మాధవ సేవ" (మానవునికి సేవ చేయడం దేవునికి సేవ చేయడమే) అనే సూత్రాన్ని అనుసరించి, ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఉచిత సేవా కార్యక్రమాలను ప్రారంభించారనీ, ఆయన స్థాపించిన శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా ఈ సేవలు కొనసాగుతున్నాయనీ బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ తెలిపారు. మండల కేంద్రమైన పాములపాడులోనీ, శివాలయంలో మండల భజన మండలి సంఘం ఆధ్వర్యంలో పుట్టపర్తి సత్య సాయిబాబా శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలలువేసి, ఆయన చేసిన సేవా కార్యక్రమాల గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భజన మండలి సంఘం అధ్యక్షులు భోజనం నాగేశ్వరరావు, గురూజీ వానాల



నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ప్రేమే మార్గం సత్యమే జీవం మానవజాతికి ఒక మంచి ఉత్తమమైన మార్గాలు తెలిపిన వ్యక్తి,అత్యాధునిక వైద్య సదుపాయాలతో కూడిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు స్థాపించబడ్డాయి. వీటిలో గుండె, మూత్రపిండాలు మరియు ఇతర క్లిష్టమైన వ్యాధులకు సంబంధించిన చికిత్సలు మరియు



శస్త్రచికిత్సలు కుల, మత, వర్ణ బేధం లేకుండా అందరికీ పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు.

# బారసాల కార్యక్రమంలో చిన్నారిని ఆశీర్వదించి నామకరణము చేసిన కస్తూరి.







**ఓబులవారిపల్లి నవంబర్ 23 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దా అజయ్ బాబు మనుమరాలు బారసాల కార్యక్రమంలో ఆదివారం రాజంపేట పట్టణంలోని వారి స్వగృహం నందు చిన్నారిని ఆశీర్వదించి "జీషా రెడ్డి" అని నామకరణం చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ఈ కార్యక్రమంలో శ్రీ కస్తూరి విశ్వనాథ నాయుడుతో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కట్టా గుండయ్య నాయుడు, పద్మాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆనందం పల్లి సర్పంచ్ మురళి రెడ్డి, రాష్ట్ర అంబేద్కర్ మిషన్ మాజీ గౌరవ అధ్యక్షులు జల్లి బాల కుమార్, మాజీ సర్పంచ్ ముక్కర శంకరయ్య, రాజంపేట పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తేనేపల్లి చిన్న, రైల్వే కోడూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్రతోటి సురేష్, యువ నాయకులు రవి, నాయక్, కస్తూరి శివ, పాలూరు సుధ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సూర్య ఘర్ పిఎం పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- విద్యుత్ శాఖ ఈ ఈ విజయరాజు



**ఎమ్మిగనూరు, నవంబరు, 23,(రిపబ్లిక్ న్యూస్)** పి యం శ్రీ సూర్యా ఘర్ పథకం ప్రతీ లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మిగనూరు విద్యుత్ శాఖ ఈఈ విజయరాజు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో సౌర విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతుందని తద్వారా గృహ వినియోగదారులు ఎలాంటి విద్యుత్ చార్జీలు భరించాల్సిన అవసరం ఉండదన్నారు. అంతే కాకుండా అదనపు విద్యుత్ ను సంస్థలు కొనుగోలు చేస్తామని తెలిపారు. అలాగే వ్యవసాయ రంగానికి సంబంధించి స్థలాన్ని చూపించి ఆయా సంస్థలతో ఒప్పందం చేసుకోవాలని సూచించారు. 100 చదరపు అడుగుల నుండి 900 చదరపు అడుగుల వరకు సోలార్ ప్యానల్ వేసుకునే అవకాశం ఉందన్నారు. 1 కిలో వాట్ నుండి 10 కిలో వాట్ వరకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని అందిస్తుందని తెలిపారు. ఒక కిలో వాట్ కు రూ. 30 వేలు, 10 కిలో వాట్ కు రూ. 78 వేలు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ఇందులో ఓసి సామాజిక వర్గానికి చెందిన వారికి 40 శాతం, బిసి సామాజిక వర్గానికి చెందిన వారికి 50 శాతం, యస్సీ, యస్టీ సామాజిక వర్గానికి చెందిన వారికి పూర్తి 100 శాతం అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ముందుగా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని, సదరు సంస్థలు ముందుకు వచ్చి సంప్రదింపులు జరుపుతారన్నారు. బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం పొంద వచ్చునని తెలిపారు.

## 2029 లక్ష్యం వైపు అందరికీ ఇళ్లు

-ఈ నెల 30న దరఖాస్తు చివరి గడువు -హౌసింగ్ డీఈఈ ప్రసాద్



**ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 21(రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికి ఇళ్లు అన్న లక్ష్యంతో 2.20 - 2024 యాప్ ను ప్రారంభించిందని, ఇందుకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30 చివరి తేది అని హౌసింగ్ డీఈఈ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి గతంలో ఉన్న పథకం రూ. 1 లక్ష 80 లతో పాటు యస్సీ, బీసీలకు రూ. 50 వేలు, యస్టీలకు రూ. 75 వేలు, ఏజెన్సీ (ట్రై బల్) ప్రాంతాల వారికి అదనంగా అందిస్తుందన్నారు. ఇప్పటి వరకు ఎమ్మిగనూరు పట్టణంలో 676, నందవరం 883,గోనేగండ్ల 1633,ఎమ్మిగనూరు మండలం 1903 గృహ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. మొత్తం 4245 లో 2447 గృహాలు వివిధ దశలో ఉన్నట్లు తెలిపారు. కొత్తగా ఎమ్మిగనూరు పట్టణం 805, ఎమ్మిగనూరు మండలం 1964,గోనేగండ్ల 1755, నందవరం 1264 మంజూరు అయ్యాయని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా , స్థలం డాక్యుమెంట్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రము, గ్రామీణ ప్రాంతాల వారు యన్ ఆర్ ఇ జి యస్ జాబ్ కార్డు జత చేయాలని సూచించారు. అర్హులను గుర్తించి పరిశీలించి జియో ట్యాగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రౌడీ షీటర్లకు కర్నూలు పోలీసుల కౌన్సిలింగ్







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 23)**కర్నూలు జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వ్యక్తులు మరియు చెడు నడత కలిగిన వారిపై ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు వారు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. నేరాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లాలో శాంతి, భద్రతలను కాపాడేందుకు పోలీసులు ఇలాంటి కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పడకేసిన పారిశుధ్యం

## పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం





**బైరెడ్డిపల్లి నవంబర్ 23 రిపబ్లిక్ న్యూస్!** బైరెడ్డిపల్లి మండలంలోగల చట్టుపక్కల గ్రామాలలో పరిశుద్ధలోపాల కారణంగా కడపనతం మరియు గౌనితిమేపల్లి గ్రామంలో మరియు కొన్ని చోట్ల కాలువలు లేక మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి,మరి కొన్ని చోట్ల కాలువలు ఆక్రమణకు లోనైనాయి, ఇప్పటికే వర్షాల కారణంగా చిన్న పిల్లలు అనారోగ్య బారినపడుతున్నారు, దీని ద్వారా దోమలు ఎక్కువై టైఫాయిడ్,మలేరియా,డెంగ్యూ, మరియు విష జ్వరాల భారిన పడుతున్నారు, ఇదివరకే ఈ విషయంగా సచివాలయంలో విన్నవించగా పట్టించుకోలేదని మండల ఆరోగ్య అధికారి స్పందించి దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

# హెచ్ ఎం ఎం హైస్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరం

## ప్రజాసేవకు జన సునామి ,అదిరిపోయి స్పందన.









**ఓబులవారిపల్లి నవంబర్ 23 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు పట్టణంలో హెచ్ ఎం ఎం హైస్కూల్లో ఆదివారం ఈ కార్యక్రమానికి సునామీల జనం తండోపతండాలుగా ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జనం సునామీల తండోపతండాలుగా హాజరయ్యారు ఈ మేఘా ఉచిత వైద్య శిబిరానికి ఊహించని అనూహ్య స్పందన వచ్చిందని రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కు రూపానంద రెడ్డి తెలిపారు, తిరుపతిలోని అరవింద కంటి ఆసుపత్రి నిపుణులైన డాక్టర్లచే నిర్వహించడం జరుగుతుందన్నారు నియోజకవర్గంలో నిరుపేద ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలు ఎలాంటి కంటి సమస్యలు ఉన్నా పరీక్షించుకొని సమస్యలు పరిష్కరించుకునేందుకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని, తెలియజేశారు
ఒక్కరోజులో వేలాది కళ్లకు వెలుగు నింపే దిశగా ఈ వైద్య శిబిరం ముందంజెలుతున్నదని ఆయన హర్షం వ్యక్తం చేశారు రైల్వే కోడూరు ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు కదులుతున్న మని,
రైల్వే కోడూరులో ఆరోవ విజయవంతమైన ఐ క్యాంప్ ప్రజలకు వెలుగు నింపుతున్నదని, నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలుగుదేశం పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేసే దిశగా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటామని ముందుకు వెళ్తామని ఆయన తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అభివృద్ధి పథకాలను ప్రజలందరికీ తెలియజేసి రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు మా వంతు కృషి చేస్తున్నామన్నారు
ఉచిత కంటి వైద్య శిబిరానికి నిపుణులైన డాక్టర్లతో అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించామని భారీ స్పందన రావడమే కాకుండా శతాధిక ఆపరేషన్లకు రూపానంద్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిపుణులైన మా డాక్టర్ల టీం సిద్ధమయ్యారని ఆయన తెలిపారు శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ అన్ని రకాల కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాలు అందజేశారు. ఆపరేషన్ అవసరమైన రోగులను ఈ సాయంత్రం ప్రత్యేక బస్సుల ద్వారా తిరుపతికి తరలించి, అరవింద ఐ హాస్పిటల్లో మరిన్ని పరీక్షలు పూర్తి చేసిన అనంతరం రేపే ఆపరేషన్లు చేయించి, ఆ తరువాత సాయంత్రం తిరిగి కోడూరుకు తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు
ఈ మొత్తం పరీక్షలు, కళ్లద్దాలు, తిరుపతి ప్రయాణం, ఆపరేషన్లు, వసతి, ఆహారం తదితర వ్యయాలను పూర్తిగా ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ భరిస్తోందని ఆపరేషన్ పూర్తయ్యేంత వరకు రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. సుమారు 200 నుండి 300 మంది వరకు ఆపరేషన్ చేయించుకునే అవకాశం ఉందని అంచనావేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు అరవ శ్రీధర్ పాల్గొన్నారు.
వైద్యశిబిరంలో వ్యవహారాలను వ్యక్తిగతంగా అయన పర్య వేక్షించారు రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ %డ ఎబుయ్% చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మరియు వారి సతీమణి ముక్కా వరలక్ష్మి,తనయుడు యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి రోగులను పరామర్శిస్తూ, వారి పరీక్షల సమయంలో ధైర్యం చెప్పి వారిలో నమ్మకాన్ని పెంపొందించారు. ప్రజల సేవకై ముక్కా



రూపానంద రెడ్డి కృషి పట్ల స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పన్నాటి వాసుదేవ రెడ్డి యువ నాయకులు ఓబిలి భాస్కర్ రెడ్డి వలువురు ఎంపీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు బూత్ కమిటీ అధ్యక్షులు కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సూర్యవంశం వడ్డే రాజుల సంఘం ఆధ్వర్యంలో
# తమ్మిశెట్టి వెంకటస్వామిరాజు జయంతి

**గుత్తి నవంబర్ 23 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు ఆదివారం శ్రీ సూర్య వంశ వడియా రాజుల సంఘం అధ్యక్షులు పీట్ల చిరంజీవి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ జామిందర్ సూర్య వంశ వడియ రాజుల సంఘం వ్యవస్థాపకులు, అయిన జమిందర్ కందులపురం తమ్మిశెట్టి వెంకటస్వామి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా తమ్మిశెట్టి వెంకట స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి తినిపించుకొని ఆయనను స్మరించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా సూర్య వంశ వడియా రాజుల సంఘం అధ్యక్షులు పీట్ల చిరంజీవి,ఓసీసీఐ స్టేట్ ఆర్గనైజయింగ్ సెక్రటరీ %ఉ%గుత్తి టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తల మారుతి ప్రసాద్,తిరుపతయ్య మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ జామిందర్ సూర్య వంశ వడియ రాజుల సంఘం వ్యవస్థాపకులు, అయిన జమిందర్ కందులపురం తమ్మిశెట్టి వెంకటస్వామి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వడియరాజులు ఆరాధ్య దైవం,1942 లో వడియరాజ క్షత్రియ సంఘము ను స్థాపించిన వ్యక్తి అని, జమీందారు శ్రీ శ్రీ శ్రీ కందులపురం తమ్మిశెట్టి వెంకటస్వామిరాజు 1906 నవంబర్-23 న తండ్రి తమ్మిశెట్టి వెంకటప్పయ్య గజపతిరాజు, తల్లీ పేరు లక్ష్మిదేవమ్మ లకు జన్మించారని,శ్రీ దేవి మూలిక ఫార్మసీ ద్వారా పనులలో గాయపడిన శ్రామికులకు తానే ఒక వైద్యుడై వైద్యం చేసేవారని, మహిళాల కట్టు బొట్టు వేష ధారణ మార్చి స్త్రీ శక్తిని, మహిళల గౌరవ మర్యదలను సంరక్షించారని,వడియరాజుల వరుసలు, గోత్రాలు ద్వారా వివాహా సంభందాలు బలపరిచారని,ఐకమత్యమే మహా బలం అని వడియరాజుల మధ్య ఐక్యమత్యన్ని ఏర్పరిచారుని, తన భుమూలు వారసత్వంగా తన సంతానానికి చెందకుండా వడియరాజ కులంలో ఉన్న నిరుపేదలకు దానం చేశారని,1942లో వడియరాజ



క్షత్రియ సంఘాన్ని స్థాపించి తన జీవితాన్ని సంఘానికి అంకితం చేశారని,కాళ్ళకి చెప్పులు లేని రోజుల్లో ఊరు రా తిరిగి జాతి ఉద్ధారణ కోసం పాటుపడ్డారని,సమాజం లో మనకు విలువను గౌరవాన్ని తెచ్చారని,పేదలకు నిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేవారని,ఆయన గోప్ప పరిశోదకుడు మరియు చరిత్రకారులని, ఎంతో మంది పెళ్ళిలకు బంగారు తాళి బొట్టు దానం చేశారుని,తన తుది శ్వాస విడిచే వరకు మన వడియరాజులు అభివృద్ధి కోసం పరితపించి పోయారని,బ్రిటిషు పరిపాలనలోనే స్వాతంత్ర్యం రాకమునుపే స్త్రీ అంటే చిన్న చూపు ఉన్న రోజులలోనే " శ్రీబివడియరాజబిక్షత్రియబిమాతకు జై " అనే స్త్రీని గౌరవించే నినాధంతో "శ్రీ వడియరాజ క్షత్రియ సంఘాన్ని" స్థాపించి వడియరాజులను ఉత్తేజపరుస్తు తద్వారా సమాజంలో చైతన్యాన్ని నేలకోల్పి తన భూములను పేదలకు దానం చేసిన మన జమిందారు "తమ్మిశెట్టి వెంకటస్వామి రాజు అని,తిరుమల తిరుపతిలో ఏనుగుపై ఊరేగే హక్కు కేవలం ఆ వెంకటేశ్వరస్వామి వారికి మాత్రమే ఉన్న రోజులలోగజరాజుపైబిఊరేగినబిగజపతిబిరాజు "శ్రీ తమ్మిశెట్టి వెంకటస్వామి రాజు అని,ఏనుగుపై ఊరేగడమే కాదు బ్రిటుషు వారికి వ్యతిరేకంగా మన జాతియ జెండాను ఏనుగపై గంభీరముగా రెపరెపలాడిచ్చిన యోధుడు "వెంకటస్వామి రాజు త్యాగంలో మన వడియరాజుల ఆడపడుచు కొల్లేటి ముద్దుబిడ్డ అయిన శ్రీ పేఊంటాలమ్మ తరువాత అంతటి స్థాయికి అర్హుడు మన వెంకటస్వామి రాజు . అందుకేనేమో ఆయన వడియరాజ క్షత్రియ మాతకు జై అనే నినాదానికి ఊపిరి పోసారని తెలిపారు. వీరు 1991 మే 22 న మరణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి సూర్య వంశ వడియా రాజుల సంఘం అధ్యక్షులు, పీట్ల చిరంజీవి, ఉపాధ్యక్షులు, రామాంజినేయులు, గౌరవా ధ్యక్షులు, హనుమంతు, మండల కమిటీ సభ్యులు, సుధాకర్, నాగరాజు, రంగనాయకులు, టౌన్ కమిటీ, తిరుపతయ్య,ఎమ్మెల్యే వెంకటరాముడు,జాయింట్ సెక్రటరీ వెంకటేష్,టౌన్ ట్రెసరేర్ వీర్రాంజినేయులు, వీరన్న, కమిటీ సభ్యులు,మునేష్, ఓసీసీఐ స్టేట్ ఆర్గనైజయింగ్ సెక్రటరీ బత్తల మారుతి ప్రసాద్, తదితరులు వద్దెర బంధువులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి టైక్వాండో పోటీలలో
# కర్నూలు విద్యార్థుల మెరుపు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 23)**
ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం బరేలి జిల్లాలో నవంబర్ 21 నుండి 23 వరకు జరిగిన 8వ క్యాడెట్ %ఉ% 41వ సీనియర్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో కర్నూలు విద్యార్థులు ప్రతిభ కనబరచి రాష్ట్రానికి కీర్తి తెచ్చిపెట్టారు. రాయలసీమ ఫిట్నెస్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీకి చెందిన బి. కార్తీక్ (10వ తరగతి, టౌన్ మోడల్ గవర్నమెంట్ స్కూల్) క్యాడేట్ అండర్%-%45 కేజీ విభాగంలో పాల్గొని ద్వితీయ స్థానం సాధించాడు. అలాగే,




వాసవి జూనియర్ కళాశాలలో ఇంటర్ II సంవత్సరం చదువుతున్న టి.ఎం. గాయత్రి సీనియర్ అండర్%-%53 కేజీ విభాగంలో ప్రతిభ కనబరచి రన్నర్‌గా నిలిచింది. జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన ఈ ఇద్దరు విజేతలకు భారత టైక్వాండో ఫెడరేషన్ అధ్యక్షులు ఫిరోజ్ అహ్మద్ ప్రత్యేక కార్యక్రమంలో మెడల్స్‌ను బహూకరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ప్రభాత్ కుమార్ శర్మ, తిరుమల జయపాల్ (క్లాస్-1 రెఫరీ - రెఫరీ చైర్మన్), టైక్వాండో శిక్షకుడు సతీష్ కుమార్ పాల్గొన్నారు. విద్యార్థుల ఈ విజయంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, శిక్షకుల కృషిని ప్రశంసించారు.

# ప్రేమ, సేవలే నిజమైన ఆధ్యాత్మికత

**యువత సేవాభావంతో ముందుకు రావాలి డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 23)** శ్రీ సత్య సాయి బాబా బోధనలు ప్రేమ, దయ, సేవ, సమానత్వానికి ప్రతీకలని డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సాయి బాబా జయంతి సందర్భంగా నగరపాలక కార్యాలయంలో బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆయన, బాబా సందేశాన్ని యువత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. మానవతా విలువలు ప్రతి ఒక్కరి జీవనశైలిలో నాటుకుపోవాలని సూచించిన డీసీ సతీష్, సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస" వంటి విలువలు అమలులో ఉంటేనే సమాజం మరింత సాత్వికంగా మారుతుందని చెప్పారు. భారతీయ సంస్కృతిలో సేవ అత్యున్నతమైన ధర్మమని, పేదలు%-%లహీన వర్గాల పట్ల ప్రేమ, దయ చూపడం బాబా బోధనల మూలసారం అని వివరించారు. యువత సేవామార్గంలో ముందుండి సామాజిక మార్పుకు దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఐ తిప్పన్న, సిబ్బంది వినోద్, గోవిందు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎం, సి డి యం, ఫోన్ పే మోసాలపై ప్రజలు అపరమ్మత్తగా ఉండాలి

**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 23,(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఓర్వకల్ ఎస్సై సునీల్ కుమార్ ఆదివారం రోజున మాట్లాడుతూ ఏటీఎం, డిపాజిట్ మెషిన్, సిడియం, ఫోన్ పే, యూపీఐ, ద్వారా తెలియని వ్యక్తులు డబ్బు జమ చేయమని, పంపమని చెప్పడం సైబర్ మోసాల భాగం. ఇలాంటి లావాదేవీలకు సహకరిస్తే అది నేరంగా పరిగణిస్తారు. అనుమానాస్పద లావాదేవీలు గమనిస్తే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి. అని ఓర్వకల్ ఎస్సై సునీల్ కుమార్ తెలిపారు



## సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం నాడు,కల్లూరు అర్బన్ 26 వ వార్డ్ తారకరామ నగర్ లో "ఫ్యూచర్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్యంఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అనంతరం మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణీ చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఈ కార్యక్రమం లో కల్లూరు మండల ఎంఈవో శ్రీనివాసులు,స్కూల్ కరెస్పాండెంట్ ఆసిఫ్ జహాన్ తదితరులు పాల్గొన్నారు



## భగవాన్ పుట్టపర్తి సత్య సాయిబాబా జయంతి

**ఓర్వకల్ ప్రతినిధి,
నవంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం మండల పరిషత్ కార్యాలయం ఓర్వకల్ నందు శ్రీ భగవాన్ పుట్టపర్తి సత్య సాయిబాబా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ZP CEO% నాసరెడ్డి , ఎంపీడీవో నాగ అనసూయ , ఎమ్మార్వో విద్యాసాగర్ మరియు మండల విద్యాశాఖ అధికారి జీ ఓంకార్ యాదవ్ పాల్గొని సత్య సాయిబాబా గురించి తమ అమూల్యమైన సందేశమును అందించటం జరిగింది. ఎంపీడీవో నాగ అనసూయ మాట్లాడుతూ సత్య సాయి బాబా చేసిన ఎన్నో, సేవ కార్యక్రమాలు మరువలేనివి అన్నారు



# పత్తి కొనుగోలు తూకాల్లో మోసాలకు కఠిన చర్యలు తప్పవు

**లీగల్ మెట్రాలజీ శాఖ ఆకస్మిక తనిఖీలు -12 కేసులు, రూ.90,000 జరిమానాలు**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 23)**
రైతుల నుండి పత్తి కొనుగోలు సమయంలో తూకాల్లో ఎలాంటి మోసాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి హెచ్చరించారు. నవంబర్ 18 నుండి 22 వరకు లీగల్ మెట్రాలజీ శాఖ ఆధ్వర్యంలో గూడూరు, కోడుమూరు, గోనెగండ్ల, దేవనకొండ, ఆదోని, కోసిగి తదితర మండలాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారని తెలిపారు.
పత్తి కమిషన్ ఏజెంట్లు, ట్రేడర్లు, వేజ్ బ్రిడ్జులు, గిన్నింగ్ ప్రెస్ యూనిట్లలో చేసిన పరిశీలనలో కొందరు వ్యాపారులు ఉపయోగిస్తున్న తూకపు యంత్రాలు రీ-వెరిఫికేషన్/స్టాంపింగ్ గడువు దాటినట్లు గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. లీగల్ మెట్రాలజీ చట్టం 2009లోని సెక్షన్ 8/25 మరియు 30 ప్రకారం మొత్తం 12 కేసులు నమోదు చేసి, రూ.90 వేలు జరిమానా విధించామని చెప్పారు. వ్యాపారులు తప్పనిసరిగా తమ తూకపు యంత్రాలను లీగల్ మెట్రాలజీ శాఖచే సరిచూసి స్టాంపింగ్ చేయించుకోవాల్సిందిగా, అలాగే వెరిఫికేషన్ సర్టిఫికేట్‌ను వ్యాపార స్థావరాల్లో ప్రదర్శించాలని కలెక్టర్ ఆదేశించారు. వినియోగదారులు కూడా తూకపు యంత్రాలపై ముద్ర ఉన్నదీ లేనిదీ గమనించాలని సూచించారు. తూకాల్లో అవకతవకలు అరికట్టేందుకు లీగల్ మెట్రాలజీ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం తనిఖీలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా ఏడు పోలీస్ స్టేషన్ల పరిధిలలో
# కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ

**అనుమానితులు, నేర చరిత్ర గలవారు, రౌడీ షీటర్లు ఇళ్లలో సోదాలు**

**సరైన ధ్రువపత్రాలు లేని 10 వాహనాలు, 145 180 ఏంఎల్ అక్రమ మద్యం బాటిల్లు స్వాధీనం**

**ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, నేర నియంతరణ కొరకే ఈ ఆపరేషన్స్**

**పోలీస్ వారి తక్షణ సహాయం కొరకు 112 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి సహాయం పొందవచ్చు**





**నంద్యాల క్రైం, నవంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు శాంతిభద్రతల పరిరక్షణ నేర నియంత్రణ కొరకు జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ఆయా సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో జిల్లా వ్యాప్తంగా ఏడు పోలీస్ స్టేషన్ ల పరిధిలలో ఈ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది.

**కార్డెన్ అండ్ సెర్చ్ చేసిన పోలీస్ స్టేషన్స్ వివరాలు**

నంద్యాల మొదటి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బయటిపేట, పాణ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని సుగాలిమెట్ట గ్రామం, ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమలాపురం గ్రామం, వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మోత్కూరు గ్రామం, జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని పారుమంచాల గ్రామం, రేవనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కలుగోట్ల గ్రామం, ప్యాపిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపొదిల్లా గ్రామం మొదలగు ప్రాంతాలలో ఆయా పోలీస్ స్టేషన్ అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని 10 మోటార్ సైకిళ్లతో పాటు అక్రమ మద్యం కలిగి ఉన్న వ్యక్తులను స్వాధీనంలోనికి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 145 (180) క్వాటర్ బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలను నివారించడమే లక్ష్యంగా, గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి అక్రమ మద్యం కలిగి ఉన్న వ్యక్తులను అరెస్టు చేసి క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిలను స్వాధీనం చేసుకోవడం జరిగినది. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ మోటార్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరంచనిచో జరిగే ప్రమాదములు, ఆటోలలో ప్రయాణికులను పరిమితికి మించి రవాణా చేయడంవలన కలుగు ప్రమాదములు, ఓవర్ స్పీడ్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనము యొక్క ఆర్.సి, ఇన్సూరెన్స్ యొక్క ప్రాధాన్యత, డయల్ యువర్ 112 కాల్ యొక్క ప్రాధాన్యత గురించి,తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.

# అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**:- ఎఫ్ డి విజయ్ కుమార్**



**బండి ఆత్మకూరు, నవంబర్ 23 (రిపబ్లిక్ న్యూస్) -** భూమిపై ఉన్న పక్రృతి సంపదను భవిష్యత్ తరాలకు అందించడంలో ప్రతి ఒక్కరికి బాధ్యత ఉందని నాగార్జున సాగర్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ ఫీల్డ్ డైరెక్టర్ విజయకుమార్ అన్నారు. ఆదివారం ఆయన బండి ఆత్మకూరు రేంజ్ కార్యాలయం సందర్శించి విలేకరులతో మాట్లాడారు. అడవులను సంరక్షించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. నల్లమల అడవి,అడవుల్లో ఉన్న జంతు జాలాలను సంరక్షణ, అడవుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొందరు స్వార్థపరులు పక్రృతి సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతి సంపదను కాపాడటం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అడవులు,ఖనిజ సంపద, జంతు జాలాలు కనుమరుగైతే మానవునీ మునుగడ కూడా కనుమరుగుతుందని హెచ్చరించారు. నల్లమల ఫారెస్ట్ లోకి అటవీ శాఖ పర్మిషన్ లేకుండా వెళ్లడం నేరమన్నారు. చెట్లను నరకడం జంతువులను వేటాడడం, అడవిలో పశువులు మేపడం చట్టరీత్యా నేరంగా పరిగణిస్తామని తెలిపారు. అటవీ సమీప గ్రామ ప్రజలు అటవీ సంపదను కాపాడేందుకు సహకారం అందించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు త్వరలోనే సెన్సెస్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వివరించారు.ప్రతి అంశాన్ని సెన్సెస్ లో సేకరించి నమోదు చేస్తారన్నారు.అడవుల్లో ఉన్న జంతు జాలాలు, జీవరాశులు, చెట్లు, పక్రృతి వనరులు, నీటి వనరులను గుర్తించి నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం నాగార్జున సాగర్ పులుల సంరక్షణ కేంద్రంగా నల్లమల ఫారెస్ట్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం జరిగిందని తెలిపారు.ఈ వన్య ప్రాణుల సంరక్షణ కేంద్రంలో అన్ని రకాల జీవరాసులను గుర్తించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పక్రృతిలో ఉన్న అడవులను జీవరాశులను నాశనం చేస్తే వాతావరణ సతుల్యం దెబ్బతిని భవిష్యత్ తరాలకు పక్రృతి వైపరీత్యాలు అతివృష్టి, అనావృష్టి కరువులు లాంటి సంక్షోభాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు.అనంతరం నల్లమల ఫారెస్ట్ లోని బేస్ క్యాంపును సందర్శించి నల్లమల్ల అడవిలోనికి వెళ్లి పరిశీలించడం జరిగింది. ఆయన వెంట రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు నాగరాజు, కాసిం నాయక్ , ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రాజేష్ ,ప్రసన్న ప్రొటెక్షన్ వాచర్ల తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలు

**సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, సేవ భగవాన్ మార్గదర్శనం**

**బాబా ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురము కలెక్టరేట్, నవంబర్23,(రిపబ్లిక్ న్యూస్):** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆంధ్రప్రదేశ్ లోని పుట్టపర్తి నందు జన్మించారనీ, ఆయన ఆధ్యాత్మిక బోధనలు మరియు మానవతా సేవలకు ప్రసిద్ధి చెందారని, చిన్నతనంలోనే తన ఆధ్యాత్మిక మిషన్‌ను ప్రకటించి సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, సేవ అనే సూత్రాల ద్వారా మానవాళిని ఆధ్యాత్మికంగా పునరుజ్జీవింపజేయాలనే సంకల్పంతో విశ్వ వ్యాప్తంగా తన బోధనలు, సేవలను విస్తరింపచేశారని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు.భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర వేడుకగా అధికారికంగా నిర్వహించాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం అనంతపురము నగరములోని జిల్లా కలెక్టరేట్ లో ఉన్న రెవెన్యూ భవన్ నందు అనంతపురము జిల్లా యంత్రాంగం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు, జిల్లా అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి, సత్యసాయి బాబా చిత్ర పటానికి పుష్పమాలలు సమర్పించారు.

**విద్యా, వైద్య ఆధ్యాత్మిక రంగాలలో వారు విస్తృత సేవలు**

ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించుకోవడం ఎంతగానో సంతోషంగా ఉందన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు విశ్వ ప్రేమ,



సేవ, శాంతి అనే భావాలను విస్తరింపచేశాయని "లవ్ ఆల్, సర్వ్ ఆల్", "హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్" మరియు "మై లైఫ్ ఈజ్ మై మెసేజ్" అనే సందేశం అందించారని, ఆయన జీవితం మనందరికీ ఒక సందేశం అని అన్నారు. పలు సేవా కార్యక్రమాలను చేశారని, విద్యా, వైద్య ఆధ్యాత్మిక తదితర రంగాలలో వారు విస్తృతంగా సేవలు నేటికీ కొనసాగుతున్నాయని, అనంతపురం జిల్లాకు త్రాగు నీరు అందించడం వంటి అనేక కార్యక్రమాలు వారి సేవా తత్పరతకు గొప్ప నిదర్శనం, అనేక మందికి ప్రేరణ అని తెలిపారు. బాబా ప్రసాంతి నిలయము అనే ఆశ్రమాన్ని స్థాపించారు. పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మించడం, గ్రామాలకు తాగునీటి ప్రాజెక్టులు అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఆయన అనేక మందిని ప్రేరణగా నిలిచారని అన్నారు. బాబా గారి సేవలను, స్ఫూర్తిని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

**మానవ సేవే మాధవ సేవ అందరికీ ప్రేరణగా**

డిఆర్ఓ ఎ.మాలోల మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రవచనాలు, ఆధ్యాత్మిక బోధనల ద్వారా ప్రపంచ ప్రసిద్ధిగాంచారని మరియు మానవ సేవే మాధవ సేవ అని అందరికీ ప్రేరణగా ఆదర్శనీయులుగా నిలిచారని పేర్కొన్నారు. ఆధ్యాత్మికం ఎంత త్వరగా పొందిన వారు ధన్యులు అన్నారు. తల్లిదండ్రుల పట్ల గౌరవం, భక్తి కలిగి ఉండాలన్నారు. విశ్వాసం అన్నింటికి పునాది అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవి కుమార్, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీ నరసింహులు, రజక సంక్షేమ కార్పొరేషన్ నుండి పరమేశ్వర్, ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ కమలమ్మ, వెంకటప్ప ఏపీ స్టేట్ ఆర్యవైశ్య సంక్షేమ కార్పొరేషన్ తదితరులు మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మన అనంతపురము జిల్లాలో పుట్టడం మన అదృష్టం అని, వారి సేవలను కరువు జిల్లాగా ఉన్న అనంతపురం జిల్లాలో విద్యా, వైద్య, త్రాగు నీటి ప్రాజెక్ట్ ల అమలుతో ప్రజలకు ఆధ్యాత్మిక ప్రబోధనలతో పాటు అనేక సంక్షేమ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్ర స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పలువురు ఉన్నత పదవులలో ఉన్న వారు, ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి తదితరులు సత్యసాయి బాబా శత జయంతి వేడుకలలో పాల్గొనడం, ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పుట్టపర్తిలో సదరు వేడుకలను గొప్పగా నిర్వహించడంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.జిల్లా సత్య సాయి సేవా సమితి నుండి పలువురు మాట్లాడుతూ వారి భావాలను వ్యక్తం చేస్తూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సాక్షాత్తు దైవ స్వరూపులు అని పేర్కొన్నారు. వారు ఎన్నో మహిమలు చూపించారనీ, వారి ప్రబోధనలు విశ్వ వ్యాప్తంగా ప్రసిద్ధి అని కొనియాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సత్య సాయి జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించడం హర్షణీయమని అన్నారు.ఈ సందర్భంగా సత్య సాయి బాబా భజనలు, కీర్తనలు పలువురు సాయి సేవా బృందం చేశారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు డా. ఆర్. రామచంద్ర మూర్తి, కన్వీనర్ నరసింహప్ప, సత్య సాయి జిల్లా బాల వికాస్ సమన్వయ కర్త గీతా సుకుమార్, ఆధ్యాత్మిక కో ఆర్డినేటర్ గంగాధర్ పలువురు జిల్లా అధికారులు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని ఖుష్బూ కొఠారి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బీసీ కార్పొరేషన్ ఈడి, డివిఇఓ, కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి, సత్య సాయి సేవా సమితి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బి, సి క్యాంప్ క్వార్టర్స్ ఖాళీ నోటీసుపై ఉద్యోగుల ఆందోళన

**ముందస్తు సమాచారం లేకుండా 15 రోజుల్లో ఖాళీ చేయమనడం అన్యాయం : వెల్ఫేర్ అసోసియేషన్ ఆగ్రహం**








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 23)**

బి క్యాంపు మరియు సి క్యాంపు క్వార్టర్స్ నందు ఎన్నో ఏళ్లుగా ఆలోట్మెంట్లు కలిగి, హెచ్ఆర్ఏ కూడా చెల్లిస్తున్న ఉద్యోగులను ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా 15 రోజుల్లోగా క్వార్టర్స్ ఖాళీ చేయాలని ఆర్అండ్‌బి, రెవెన్యూ అధికారులు ఒత్తిడి చేయడం తీవ్రంగా ఖండించదగ్గ విషయంలోనని క్వార్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. కొత్త ఇళ్ల అద్దెలు రెండింతలు పెరగడం, సరైన వసతి దొరకకపోవడంతో ఉద్యోగ కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా మహిళలు, చిన్న పిల్లలు మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పిల్లల చదువులు, పాఠశాలలు దృష్ట్యా అకస్మాత్తుగా ఇళ్లు ఖాళీ చేయడం అసాధ్యమని వారు తెలిపారు. హైకోర్టు బెంచ్ పేరుతో ఉద్యోగులను బెదిరించి తక్షణ ఖాళీ చేయమని ఒత్తిడి చేయడం సమంజసం కాదని అసోసియేషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాలను రోడ్డుపైకి తోసేయకుండా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ నేపథ్యంలో సమస్యను వెంటనే పరిష్కరించి ఉద్యోగ కుటుంబాలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ ఎస్వీ మోహన్ రెడ్డిని నాయకులు కలిసి తమ బాధను వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎస్వీ మోహన్ రెడ్డి ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# బహుజన సేన - ఆధ్వర్యం లో నేటి నుంచి బౌద్ధ ధమ్మ దీక్షలు ప్రారంభం

**- రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు శ్రీ చందు**






**మదనపల్లి, 23 నవంబర్ ( రిపబ్లిక్ న్యూస్ ):** సమాజంలో ప్రస్తుతం ఉన్న అసమానత్వం, వివక్ష,కులవ్యవస్థ వంటివాటిని తిప్పుబాటు చేయడం కోసం.నేటి సమాజం లో ధమ్మ దీక్ష అవసరం వ్యక్తులకి హక్కులు, గౌరవం, పరిపూర్ణ గుర్తింపు లభించాలంటే ధమ్మ దీక్ష ద్వారా బౌద్ధమతాన్ని స్వీకరించడం ద్వారా సాధ్యమవుతుంది.సమానత్వం, మానవతా విలువలు, శాంతి, కరుణ, ప్రమాదత, జ్ఞానం వంటి విలువలు బౌద్ధమతంలో ప్రధానంగా ఉంటాయి.ఆత్మగౌరవాన్ని, స్వేచ్ఛను, పరస్పర గౌరవాన్ని అలవాటు చేయడానికి ఇది పెద్ద మార్గం.బౌద్ధ మతం లోకి మారడ అడ్వాంటేజస్ ద్వేషం, అసమానత్వం మీద ఆధారపడిన ఇతర వ్యవస్థల నుంచి బయట పడటానికి ఇది మార్గం.ప్రజాస్వామ్య, హేతుబద్ధ, ఆధునిక ఆలోచనలను అలవాటు చేయడంలో బౌద్ధ మతం ఉపయుక్తంగా ఉంటుంది.మానవతా తత్వాన్ని నిలబెట్టే సామాజిక విప్లవానికి ఇది పునాది.మొత్తం మీద, ధమ్మ దీక్ష ద్వారా ఒక వ్యక్తి మాత్రమే కాదు, సమాజంలో ఉన్న అసమానత్వాలను, వివక్షను తగ్గించడానికి, మానవతా విలువలను ప్రచురించడానికి, నేటి నుండి బహుజన సేన - ఆధ్వర్యంలో బౌద్ధ దీక్ష ప్రారంభం అవుతుంది, బుద్ధిస్టులు, అంబేద్కరిస్టులు, బౌద్ధ మతాన్ని అనుసరించే వాదులు ఇ నెంబర్ 6302348949 నీ సంప్రదించి,సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.

# ఘనంగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ 11వ ఆవిర్భావ వేడుకలు

**ఎమ్మిగనూరు, నవంబర్, 23,(రిపబ్లిక్ న్యూస్):** నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పోగు శ్రీనివాస్ గారి మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అలిగిరి రవిలిఆదేశాల మేరకు ఈరోజు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలంలోని న్యూ ఎస్సీ కాలనీలో కలగట్ల రోడ్డు నందు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ 11 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ఆయన పిలుపుమేరకు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ డివిజన్ అధ్యక్షులు సమాల చార్లెస్ మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు పుట్టపాశం మారెప్ప లు పాల్గొన్నారు. ముందుగా వారు ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి పూలతో నివాళులర్పించి నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ పతాకమును ఎగురవేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ ప్రసంగిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి మరియు జాతికి ఆయన చేసిన మేలులు గూర్చి తెలియజేశారు. అలాగే ఆయన అనగారిన వర్గాల వారి కోసం తన జాతి కోసం తన జాతి వారు నిద్రపోతున్న



తను మేల్కొని తన జాతికి ఒక రక్షణ కవచం లా రాజ్యాంగాన్ని రచించారు. కేవలం తన జాతి వారి కోసమే కాక యావత్ భారతదేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, వాక్ స్వాతంత్రం, ఆడవారికి ఆస్తి హక్కు, సమానత్వపు హక్కు, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి తమను పాలించే నాయకులను ఎన్నుకునే ఓటు హక్కు, ఇంకా ఎన్నో ఎన్నెన్నో దేశంలోని ప్రజలందరి కోసం ఆయన నిద్ర లేని రాత్రులు గడిపి భారతదేశానికి వెలుగును పంచిన గొప్ప విద్యావేత్త సంఘసంస్కర్త అని ఆయన ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు అని కొనియాడారు. మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ మాట్లాడుతూ తాము పరిశపోగు శ్రీనివాస్ అన్న గారి నాయకత్వంలో దళితుల కోసం పోరాడుతున్నామని ఎవరికి ఏ ఆపద వచ్చినా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తరఫున ముందుండి పోరాడుతామని ఆమె తెలియజేశారు.



ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు పుట్టపాశం మారెప్ప మాట్లాడుతూ దళిత జాతికి ఏ సమస్య వచ్చిన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వారి పక్షాన నిలబడుతుందని వారికి న్యాయం చేసి చివరిదాకా వారికి అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లికలుగొట్ల యేసు రాజు, మండల అధ్యక్షుడు గుడికల్ యోబు, గోనెగండ్ల మండల అధ్యక్షుడు దుగ్గెన్న, నందవరం మండల నాయకులు నాగన్న, మరియు చిన్న,కూలూరు నాయకులు భాస్కర్,సుమాల రమేష్, సుమాల సురేష్, నాయకులు డేవిడ్, కె పాల్ మరియు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సత్య సాయి బాబా జయంతి బాల భారతి స్కూల్లో ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)** ఆదివారం నాడు,ఓర్వకల్లు మండలం బాల భారతి స్కూల్ లో నిర్వహించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి , మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా బోధనలు ప్రేమ దయ సేవ సమానత్యానికి ప్రతీ కలని ఎమ్మెల్యే పేర్కొన్నారు, సాయిబాబా జయంతి సందర్భంగా ఓర్వకల్ మండలంల బాల భారతి స్కూల్లో బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు సత్య సాయి బాబా చేసిన సేవలు మరువలేని ఉన్నారు ఓర్వకల్లు మండల కేంద్రంలో బాల భారతి స్కూల్లో సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు



# ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కడపనతం సర్పంచ్

**బైరెడ్డిపల్లి నవంబర్ 23 రిపబ్లిక్ న్యూస్!** ప్రజా నిధులతో నిర్మితమైన ప్రభుత్వ భవనాలు మరియు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన అవగాహన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి పాల్గొని ప్రతి జిల్లాలో నాణ్యమైన వైద్య విద్య పేద ప్రజలకు కూడా అందాలని, ప్రయివేటు ఆసుపత్రిలో పేద ప్రజలను దోచుకుంటాయని అవి పూర్తిగా ప్రభుత్వం అధీనంలో నడవాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హయంలో తెచ్చిన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు మరియు ప్రజా ఆరోగ్య వ్యవస్థను ప్రభుత్వమే ముందుండి నడిపించాలని ప్రజలు



సహకరించి ప్రైవేటీకరణను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైసీపీ యూత్ లీడర్ రవికుమార్, ప్రభాకర్,వెంకటేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





# భగవాన్ సత్యసాయి బాబా చేసిన సేవలు శాశ్వతం

## కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుడు, కలెక్టర్ డాక్టర్ ఏ సిరి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 23)**
భగవాన్ సత్యసాయి బాబా విద్య, వైద్యం, ఆధ్యాత్మికం, నీటి ప్రాజెక్టులు వంటి విభాగాల్లో చేసిన సేవలు శాశ్వతం అని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సత్యసాయి బాబా శత జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతపురం జిల్లా ఎడారీకరణ వైపు సాగుతున్న సమయంలో బాబా ఆవిర్భావం అక్కడి ప్రజలకు వరమైందన్నారు. ఆయన తీసుకొచ్చిన నీటి ప్రాజెక్టులు, స్థాపించిన విద్యా%-%వైద్య సంస్థలు జిల్లాలో అభివృద్ధికి పునాది అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 166





దేశాల్లో సాయి సేవా సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్న ఎంపీ, బాబా బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ అనే విలువలను జీవితాల్లో ఆచరిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి బాబా "ప్రేమే మన మతం, ప్రేమే మన కులం" అని చెప్పిన సందేశం శాశ్వతమని అన్నారు. అనంతపురం జిల్లా కరవు సమస్యను బాబా గారి ప్రాజెక్టులు అధికంగా తగ్గించాయని గుర్తుచేశారు. కర్నూలులో అక్షరాస్యత పెంపు కోసం చర్యలు తీసుకుంటామని, ఈ కార్యక్రమంలో సాయి సంస్థల సహకారం అవసరమని వెల్లడించారు.

బాబా సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు విలువలు ప్రతి ఒక్కరి జీవితాన్ని మార్గనిర్దేశం చేస్తాయని చెప్పారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డి.ఆర్.ఓ. సి. వెంకట నారాయణమ్మ, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ మహేశ్వర రెడ్డి, డీసీహెచ్‌ఎస్ డా. జాఫ్రుల్లా, మలేరియా అధికారి నూకరాజు, ట్రస్ట్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కన్వీనర్ అశోక్ కుమార్, పీ. లక్ష్మీ సరోజ తదితరులు పాల్గొన్నారు.



# ఏటీఎం-సిడియం, ఫోన్ పే/ యూపీఐ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సూచనలు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 23)**
ఏటీఎం డిపాజిట్ మెషీన్లు సిడియం , ఫోన్ పే/యూపీఐ సేవలను ఉపయోగించి జరుగుతున్న సైబర్ మోసాలు పెరుగుతున్నాయని గుర్తించి, ప్రజలు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదివారం హెచ్చరించారు. తెలియని వ్యక్తుల ద్వారా అక్రమ లావాదేవీలు చేయించేందుకు కొందరు నేరగాళ్లు ప్రయత్నిస్తున్నారు. ఏటీఎం లో డబ్బు జమ చేయండి, ఈ నంబర్‌కు ఫోన్ పే/ యూపీఐ ద్వారా పంపండి, కమిషన్ ఇస్తాం అంటూ ప్రజలను అక్రమ కార్యకలాపాల్లోకి దింపుతున్నారని ఆయన తెలిపారు.



**జిల్లా ఎస్పీ కీలక సూచనలు**
తెలియని వ్యక్తుల సూచన మేరకు ఏటీఎం సిడియం లో డబ్బు జమ చేయవద్దు

అపరిచితుల కోసం ఫోన్ పే/ గూగుల్ పే/యూపీఐ ద్వారా డబ్బులు పంపవద్దుఇవి మనీ లాండరింగ్ – సైబర్ నేరాలకు సంబంధించిన అక్రమ చర్యలు అలాంటి లావాదేవీల్లో పాల్గొనే వ్యక్తులు కూడా నేరానికి సహకరించినట్లే పరిగణింపబడతారుఏవైనా అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే1930 %-% సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలిసైబర్ మోసానికి గురైన వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలని, అదనంగా **www.cybercrime.gov.in** లో కూడా ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

### ఎన్ సిసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న

# కడపనతం పాఠశాల విద్యార్థులు



**బైరెడ్డిపల్లి నవంబర్23 రిపబ్లిక్ న్యూస్!**
కడపనత్తం ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యం లో ఎన్ సి సి దినోత్సవాన్ని ఘనగనిర్వహిచారు ఎన్ సి సి ఉపాధ్యాయుడు చిరంజీవి మాట్లాడుతూ యువతను క్రమశిక్షణ కలిగిన మరియు బాధ్యతాయుతమైన, సహనం,ఓర్పు గల దేశ భక్తి పౌరులు గా మరియు సత్ప్రవర్తన గలిగిన విద్యార్థులుగా తీర్చిదిదడ్డమే ఎన్ సి సి లక్యం అని తెలియజేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు.



# విజయవంతమైన దివ్యాంగుల కొలతల కార్యక్రమం.

**నంద్యాల బ్యూరో, నవంబర్ 23,(రిపబ్లిక్ న్యూస్):**
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకల సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం లోని ఆయుష్ యోగా కేంద్రంలో ఆదివారం దివ్యాంగులకు కృత్రిమ అవయవానుల కొరకు 120 మంది హాజరు కాగా ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం ఎండి ఫిరోజ్,లాయర్ తులసి రెడ్డి,రోటరీ మాజీ గవర్నర్ కందుకూరు శ్రీరామమూర్తి,కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు పేదలకు కార్పొరేట్ ఆస్పత్రి మరియు ఉచిత విద్య మంచినీటి సౌకర్యం మొదలవునవి చేసిన గొప్ప మహనీయులు ఆ మార్గంలో నడుస్తున్న భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు ఖండే ఆనంద్ గురూజీని మరియు కార్యవర్గ సభ్యులను అభినందిస్తూ కృత్రిమ అవయంల



కొరకు సుమారు 120 మందికి ఉచితంగా వారికి కొలతలు తీసుకొని సుమారు 12 లక్షల రూపాయల కార్యక్రమాన్ని చేపట్టి చుట్టుపక్కల జిల్లాల నుండి విచ్చేసిన వారికి అందరికీ ఉచితంగా అందించడం అనేది అభినందించ విషయం అని వారన్నారు. లాయర్ తులసి రెడ్డి గారు మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ చేపడుతున్న బృహత్తర కార్యక్రమంలో నేను ప్రతి సంవత్సరము 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తానని తెలియజేస్తూ ఎంతోమంది నిర్భాగ్యులకు బడుగు



బలహీన వర్గాల వారికి చేయూతగా ఉండి భారతదేశం యొక్క విలువలను తెలియజేసే విధంగా పాఠశాల యందు వ్యాసరచన పోటీలు క్విజ్ పోటీలు ఏర్పాటు చేస్తున్నందుకు చాలా సంతోషం అన్నారు. కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ గారు మాట్లాడుతూ యోగాకే పరిమితం కాకుండా రోటరీ క్లబ్ లయన్స్ క్లబ్ లాంటి స్వచ్ఛంద సంస్థల లాంటి ఒకటైన భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షునిగా ఆనంద్ గురూజీ ఎన్నికైనప్పటి నుండి కొనసాగిస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు.

# జగ్గయ్యపేటలో పలు శుభకార్యాల్లో తాతయ్య పాల్గొన్నారు



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, నవంబర్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన పలు శుభకార్యాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను ఆశీర్వదించారు. నియోజకవర్గం లో జరిగిన ప్రతి కార్యక్రమంలో తాతయ్య హాజరై కుటుంబాల ఆనందాల్లోపాలుపంచుకున్నారు.
సత్యసాయి వందవ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేజగ్గయ్యపేట పట్టణంలోని సత్యసాయి ప్రశాంతి మందిరం లో కమిటీ సభ్యులు నిర్వహించిన పుట్టపర్తి సత్యసాయిబాబా వందవ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు.

**భవ్యశ్రీ నిశ్చితార్థ వేడుకలో ఆశీర్వచనలు**
పెనుగంచిప్రోలు %+ూ=% ఫంక్షన్ హాల్‌లో, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి కేశవాచారి%-% శ్రీవాణి దంపతుల కుమార్తె భవ్య శ్రీ నిశ్చితార్థ వేడుకలో తాతయ్య పాల్గొన్నారు. కాబోయే వధూ వరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

**మర్రెబోయిన కుటుంబ నిశ్చితార్థంలో పాల్గొనడం**
పెనుగంచిప్రోలు నూతలపాటి కన్వెన్షన్ హాల్‌లో, తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం అర్చకులు మర్రెబోయిన హుస్సేన్%-%లక్ష్మీ తిరుపతమ్మ దంపతుల కుమార్తె నిశ్చితార్థ వేడుకలో ఎమ్మెల్యే హాజరై వధూవరులను దీవించారు.

**ఉప్పలమ్మ కొలుపు కార్యక్రమం లో ఎమ్మెల్యే**
జగ్గయ్యపేటలో తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ నివాసంలో, వారి కుమారుని వివాహానుసం ధానంగా నిర్వహించిన ఉప్ప లమ్మ కొలుపు కార్యక్రమంలో కూడా తాతయ్య పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబాన్ని ఆశీర్వదించారు.

# చనిపోయిన తర్వాత వారి కుటుంబాలను రోడ్డుపాలు చేస్తారా

### - ఏడవ రోజు దీక్షలో

**ఎమ్మిగనూరు, నవంబర్, 23,(రిపబ్లిక్ న్యూస్)**
7,వ రోజు దీక్షల సందర్భంగా కళ్ళు గంతులు కట్టుకుని నిరసన వ్యక్తం చేసిన చనిపోయిన కార్మిక కుటుంబ సభ్యులు: ఏఐటీయూసీ, ఐఎఫ్టియు మున్సిపల్ కార్మికులు బతికున్నంత కాలం అధిక పనితో అనారోగ్య పాలు చేసి, కార్మికులు మరణించిన తర్వాత వారి కుటుంబాన్ని రోడ్డు పాలు చేయడం తగుదని లిసిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న తెలిపారు.

ఆదివారం నిరాహార దీక్షలు 7 రోజుకు చేరుకున్న సందర్భంగా చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ వినూత్నంగా కళ్ళకు గంతులు కట్టుకుని నిరసం వ్యక్తం చేయడం జరిగిందని లిఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ తెలిపారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు బతుకు ఉన్నంతకాలం పని ఒత్తిడి, అధిక పని భారం వల్ల అనారోగ్య పాలై చనిపోవడం జరుగుతుందని, కార్మికుల బతుకు ఉన్నంతకాలం పని భారంతో వేధించి చనిపోయిన తర్వాత వారి కుటుంబాలను రోడ్డుపాల్ చేయడం ఎంతవరకు సమంజసం అని వారు తెలిపారు.

గత ఏడు రోజుల నుండి నిరాహార దీక్షలు కూర్చున్నప్పటికీ కనీసం సంబంధిత అధికారులు చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించే విషయంలో



పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ చోద్యం చూస్తున్నారు అని వారు తెలిపారు.

కనీసం శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వరరెడ్డి కలుగజేసుకుని ఎవరైతే మున్సిపల్ విధుల్లో ఉండి మరణించిన 13 మంది కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజయేంద్ర, మున్సిపల్ కార్మికుల నాయకులు భీమన్న గౌడ్, కిరణ్, రాజు, అశోక్, రాము తదితరులు పాల్గొన్నారు

## ఆళ్లగడ్డ పేరాయిపల్లె వద్ద అర్ధరాత్రి
# రోడ్డు ప్రమాదం... ఇద్దరు మృతి
### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్





**నంద్యాల క్రైం, నవంబర్ రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పరిధిలోని ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేరాయిపల్లె మెట్ట వద్ద నేటి తెల్లవారుజామున లారీ ఆగి ఉన్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొని ప్రమాదానికి గురికావడం జరిగింది. ప్రమాదం జరిగిన ఘటనలో మైత్రి ట్రావెల్స్ బస్సు ముందు, వెనుక భాగాలు దెబ్బతినాయి. బస్సులో 08 మంది తీవ్ర గాయాలపడ్డారు వారిలో 03 చికిత్స అనంతరం డిశ్చార్జ్ కావడం జరిగింది. ఇద్దరు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవర్ లారీ కేబిన్‌లో ఇరుక్కొని పోవడంతో స్థానికులు రోప్ సాయం చేసి బయటకు తీశారు.గాయపడిన వారిని ఆళ్లగడ్డ ప్రభుత్వ సీ.హెచ్.సి ఆసుపత్రికి తరలించారు. ప్రమాదఘటన తెలియగానే నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదివారం సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన ప్రదేశంను పరిశీలించి ముందుగా హైవేపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అనంతరం ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. ప్రమాదం కారణంగా గాయపడిన వారిని ఆళ్లగడ్డ గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స నిమిత్తం తరలించగా వారిని పరామర్శించడం జరిగింది. కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్, రూరల్ ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి పాల్గొన్నారు.

## ఈ నెల 24న ప్రజా సమస్యల పరిష్కార వేదిక
### సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, నవంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):** ఈ నెల 24న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీలు స్వీకరించబడునని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో **meekosam.ap.gov.in** ద్వారా కూడా సమర్పించవచ్చున్నారు.అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు.అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## నేటి నుండి రైతన్న మీకోసం కార్యక్రమం
### -నంద్యాల మండలం వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు



**నంద్యాల బ్యూరో,నవంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేటి నుండి డిసెంబర్ మూడవ తేదీ వరకు రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 24.11.25 నుండి 29.11.25 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో నీ రైతు కుటుంబాలను గ్రామస్థాయి టీం సందర్శించి రైతన్న మీకోసం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరించనున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందేశాన్ని రైతులకు కరపత్రాలు రూపంలో అందజేస్తున్నట్టు వారు తెలిపారు. వ్యవసాయంలో చేపట్టవలసిన ఐదు సూత్రాలను రైతులకు వివరించడం జరుగుతుందని ఈ విధంగా ప్రతిరోజు కనీసం 9 మంది రైతులను వారి ఇంటి వద్ద కలిసి ప్రస్తుతం వాడు సాగు చేస్తున్న పంటల వివరాలను అలాగే వ్యవసాయ పద్ధతులను తెలుసుకొని తద్వారా భవిష్యత్తులో చేపట్టవలసిన వ్యవసాయ పద్ధతుల గూర్చి చర్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ విధంగా రైతుల ద్వారా సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించి డిసెంబర్ మూడో తేదీన గ్రామసభలో నిర్వహించిరబీ 2025,ఖరీఫ్2026, రవి 2026 కు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్టు అని తెలిపారు కావున రైతు సోదరులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## సరసమైన ధరకు నాణ్యమైన బంగారు ఆభరణాలు
# అందించడం అన్సర్ జువెలర్స్ ప్రత్యేకత






**-మంత్రి ఫరూక్.**

**నంద్యాల బ్యూరో, నవంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):**
పేద మధ్యతరగతి ప్రజల కోసం సరసమైన ధరలకు నాణ్యమైన బంగారు ఆభరణాలను అందించడం అన్సర్ జువెలర్స్ ప్రత్యేకమని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల పట్టణంలో మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా నూతన అన్సర్ జువెలర్స్ షో రూమ్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ అన్సర్ జువెలర్స్ వారు చాలా నాణ్యతతో,నమ్మకమైన బంగారు ఆభరణాలను వజ్రాభరణాలు మనకు అందిస్తుందని, పేద మధ్యతరగతి ప్రజల కోసం బంగారు తొడుగు తొడిగిన వెండితో తయారుచేసిన ఆభరణాలు ఇక్కడ లభిస్తాయని అన్నారు. పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి ఆభరణాలను నంద్యాలలో తీసుకొచ్చిన అన్సర్ జువెలర్స్ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుతం సమాజంలో బంగారు ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు బంగారాన్ని కొనలేని పరిస్థితులు ఏర్పడ్డాయని,చౌక ధరలతో వివిధ రకాల ఆభరణాలు అందుబాటుకు తీసుకువచ్చారని అన్సర్ జువెలర్స్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా అన్సర్ జువెలర్స్ వారు మాట్లాడుతూ వెడ్డింగ్ సీజన్ సందర్భంగా సరికొత్త ఆఫర్లతో అన్సర్ జువెలర్స్ మీ ముందుకు వచ్చిందని నంద్యాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం లక్కీ డ్రా ద్వారా మొదటి బహుమతిగా కారును పొందిన బాలాజీ కాంప్లెక్స్ చెందిన అనురాధ,రెండో బహుమతిగా స్కూటీ పొందిన ఫరూక్ నగర్ కు చెందిన మాలాన్బి కి బహుమతిగా అందజేశారు. అనంతరం మంత్రి ఫరూక్ ను జ్యువెలర్స్ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి విజయ్ కుమార్,కాఖా మొహిద్దిన్, జైలన్, నిరంజన్ రెడ్డి,కొండారెడ్డి, చలం బాబు,బుగ్గ రాముడు,కృపాకర్, జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.









## మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు

**25 మంది మైనర్లకు జరిమాన**

**రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ప్రజల రక్షణ కోసమని గుర్తించాలి**

**నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా**



**నంద్యాల క్రైం, నవంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):** రహదారి ప్రమాదాలను నివారించడమే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా, కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్ సూచనలతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం ట్రాఫిక్ పోలీసులు పట్టణ కేంద్రంలో మైనర్లు వాహనాలు నడపడం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా 25 మంది మైనర్లు చట్టవిరుద్ధంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి, ఒక్కొక్కరికి 5,000/- రూపాయల చొప్పున 1,25,000/- జరిమాన విధించడంతో పాటు వారిని తల్లిదండ్రులు, సంరక్షకులను స్టేషన్ వద్దకు పిలిపించి రహదారి భద్రత, మైనర్ల వాహన నడపడం వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు మరియు బాధ్యతగల పర్యవేక్షణ అవసరంపై అవగాహన కల్పించారు. అదనంగా, మైనర్లకు ట్రాఫిక్ నియమాలు, సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరం జరుగుతూ ఉంటాయి. కావున ప్రజలు తప్పనిసరిగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని కోరుకోవడం తోపాటు ఇవన్నీ ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా రక్షణ కోసమేనని గుర్తించి పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.


## ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలు
### ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డీఎస్పీ కె.ప్రమోద్



**నంద్యాల క్రైం, నవంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లు ఆళ్లగడ్డ టౌన్, ఆళ్లగడ్డ రూరల్, చాగలమర్రి, దొర్నిపాడు, శిరివెళ్ల, ఉయ్యాలవాడ, రుద్రవరం, కోవెలకుంట్ల, రేవనూరు, సంజామల, కొలిమిగుండ్ల యుపిఎస్ మొదలగు పోలీస్ స్టేషన్ ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఎవరైనా గానీ ఏవైనా సభలు, సమావేశాలు,ర్యాలీలు, ఉత్సవాలు , ధర్నాలు ,రాస్తారోకోలు నిర్వహించుకొదలచిన వారు తప్పనిసరిగా పోలీస్ వారి అనుమతి తీసుకోవాలి. సభలు, ఊరేగింపులు, బహిరంగ సభలను నియంత్రించకపోతే, శాంతిభద్రతలకు భంగం వాటిల్లడంతోపాటు ప్రజాజీవనానికి ప్రమాదం, ప్రజా ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది.కావున పై పేర్కొన్న షరతులకు సంబంధించి ఏదైనా ఉల్లంఘన చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుంది. ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహించవలసి ఉంటుంది. పోలీసు చట్టంలోని 30 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ప్రజలకు ఆదర్శప్రాయులు

**జిల్లా కలెక్టర్**
**జి. రాజకుమారి**







**నంద్యాల బ్యూరో, నవంబర్ 23,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణం సంజీవనగర్‌లోని సత్య సాయి కళ్యాణమండపంలో ఆదివారం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు భగవాన్ సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భగవాన్ సత్య సాయి శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. “భగవాన్ సత్య సాయి బాబా బోధనలు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాలకు చేరాయన్నారు. ప్రతి కుటుంబంలో ఆయన ప్రార్థనలు వినిపిస్తున్నాయంటే, ఆయన ఆధ్యాత్మిక ప్రభావం ఎంత విస్తరించిందో అర్థం చేసుకోవచ్చు,” అని అన్నారు. విద్య, వైద్యం, తాగునీటి సరఫరా వంటి రంగాల్లో సత్యసాయి ట్రస్ట్ అందిస్తున్న సేవలు లక్షలాది ప్రజలకు జీవితాంతం నిలిచే వరమని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో తాగునీటి కొరత ఉన్న అనేక జిల్లాల్లో సత్య సాయి సిపిడబ్ల్యు (%జూఔ%) పథకాలు అమలు చేయడం ద్వారా బాబా సేవలు ప్రజలకు చేరువయ్యాయని వివరించారు.‘కేజీ నుంచి ఉన్నత విద్య వరకు విలువల ఆధారిత విద్యను ఉచితంగా అందిస్తూ, విద్యార్థులను సమాజ సేవకు సిద్ధం చేసే వ్యక్తిత్వ వికాసం సత్య సాయి ఆశ్రమం ప్రత్యేకత,” అని కలెక్టర్ అన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తూ, వారికి స్ఫూర్తిదాయకంగా ఉండటం బాబా బోధనల మహత్తు అని అన్నారు. అత్యాధునిక వైద్య సౌకర్యాలతో ప్రసిద్ధిగాంచిన సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో పేదలకు పూర్తిగా ఉచితంగా వైద్యం అందించడం బాబా కరుణా భావానికి ప్రతీక అని కలెక్టర్ పేర్కొన్నారు. “ఇలాంటి సేవా తత్పరత మనందరిలో పెరిగి, సమాజం పట్ల బాధ్యతతో సేవ చేయాలనే స్ఫూర్తి కలగాలని భగవంతున్ని కోరుకుంటున్నాను,” అని కలెక్టర్ తెలిపారు. అనంతరం సత్య సాయి శత జయంతి సందర్భంగా ముగ్గురు మహిళలకు కుట్టు మిషన్లు, ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి.



**నంద్యాల బ్యూరో, నవంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు మాల ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ అనే ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఆదివారం మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నంద్యాలలోని ఒక ప్రధాన జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని వివిధ కుల సంఘాలు మరియు ఉద్యోగ సంఘాలు గతంలో చేసిన అభ్యర్థులను మేరకు నంద్యాల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున మంత్రి మరియు జిల్లా కలెక్టర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారని, కానీ ఇది జరిగి 7 నెలల కావస్తున్న విగ్రహ ప్రతిష్టకు సంబంధించి ఎటువంటి పని జరగడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు డిసెంబర్ 6వ తేదీ అంబేద్కర్ జయంతి నాటికి నిర్ణీత ప్రదేశంలో విగ్రహాన్ని రచించారు చర్య తీసుకోవాలని మంత్రిని వారు అభ్యర్థించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# కలెక్టరేట్ కార్యాలయం లో శ్రీ సత్య సాయిబాబా శత జయంతి

### సత్య సాయి బాబా చూపిన సేవ, ధర్మ మార్గం ఎల్లవేళలా అనుసరణీయం

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23( రిపబ్లిక్ న్యూస్)**

ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి హాలు నందు నిర్వహించిన శ్రీ సత్య సాయి బాబా శత జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ సేవే పరమావదిగా సేవా కార్యక్రమాలు చేపట్టి విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు ప్రేమ, ఆధ్యాత్మిక బోధనలతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు .భగవాన్ సత్య సాయిబాబా వారి సేవలు నిరుపమానమని కొనియాడారు. పేదలకు సత్య సాయి సేవా ట్రస్టు ద్వారా ఉచితంగా వైద్య సేవలు, విద్యా సంస్థలు నిర్వహణ అందించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. తమ బోధనలలో సర్వమతాల విశిష్టతను తెలుపుతూ, ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. అనంతరం జిల్లా సత్య సాయి సేవా బృందం సభ్యులచే భజన గీతాలు ఆలపించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డి.వై.యస్.ఓ. గంగాల రమేష్, సత్య సాయిబాబా సేవా సంస్థ మెదక్ జిల్లా అధ్యక్షులు సిరిగే ప్రభాకర్, సత్య సాయి సేవా బృందం సభ్యులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం





## ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**మెదక్ జిల్లా ప్రతినిది నవంబర్ 23( రిపబ్లిక్ న్యూస్)**

మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమనికోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతున్నామని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు.

పాపన్నపేట మండల కేంద్రంలోని , మెదక్ మండలం పాతూరులో, రామాయణపేటలో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి. ఎమ్మెల్యే మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని. మహిళా సంఘాలు నిర్ణయించిన మోడల్ చీరలను పంపిణీకి ఎంపిక చేశామని తెలిపారు.మహిళల ఆత్మగౌరవమే తమకు ప్రధానమని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. రైతులు పండించిన వరిని బోనస్ ఇచ్చి మరి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయకుండా ఇక్కడే బియ్యం చేసి పౌరసరఫరాల శాఖ చౌక ధర దుకాణాల ద్వారా నిరుపేదలకు ఒకరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, ఈ ఘనత ప్రజా ప్రభుత్వాని కే దక్కుతుందన్నారుఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడికి రాయికల్ మండల నాయకుల ఆత్మీయ సన్మానం

**రాయికల్ పట్టణం,నవంబర్ 23, ( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన జిల్లా కమిటీ అధ్యక్షుల్లో భాగంగా జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గీయుడైన గాజంగి నందయ్య నియమితులయ్యారు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఇందిరా భవన్‌లో నందయ్యను ఘనంగా సన్మానించారుకొత్తగా బాధ్యతలు స్వీకరించిన నందయ్యకు రాయికల్ మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల బోకేలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. డిసిసి అధ్యక్షుడి నియామకంపై సంతోషం వ్యక్తం చేసి పార్టీ బలపడేందుకు నందయ్య నాయకత్వం కీలకమని అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మాజీ జెడ్పిటిసి గోపి మాధవి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,కొయ్యేడి మహిపాల్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కోడి పెల్లి ఆంజనేయులు,తలారి రాజేష్,మండ రమేష్, కోసరి మహేష్, కాటిపల్లి రాజశేఖర్,హరీష్ రావు,బొమ్మ కంటి నవీన్ కిరణ్ బత్తిని నాగరాజు సుధీర్ జలవతి బొద్దులశివ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.






# సర్పంచి అభ్యర్థి బరిలో మీ ఒగ్గు సాయికుమార్



**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 23( రిపబ్లిక్ న్యూస్):**

ఆందోల్ నియోజకవర్గ కేంద్రమైన ఆందోల్ మండలం నేరడు గుంట గ్రామానికి చెందిన యువ కుర్రాడుగా స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు అన్ని పార్టీలు ప్రాతినిధ్యం కల్పించే విధంగా ముందుకు పోవాలని కోరుకుంటూ అందులో భాగంగానే నేరేడు గుంట గ్రామంలో ఇప్పటికే సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానంటూ ప్రచారాలు చేసుకుంటూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఇదివరకే గ్రామములో కొన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న యువ నాయకుడిగా మీ ఒగ్గు సాయికుమార్ నేరేడుగుంట గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటున్న నన్ను గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించి గ్రామానికి సేవ చేసి అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి నా వంతుగా కృషి చేస్తానని ఒక నమ్మకంతో ముందుకు వస్తున్న నన్ను కుల మతాలకతీతంగా రాజకీయ పార్టీలకతీతంగా నన్ను మీ బిడ్డల ఆశీర్వదించి సర్పంచిగా నాకు మీ అందరి ఆశీర్వాదాలతో నన్ను ముందుకు వెళ్లేలా నడిపిస్తారని కోరుకుంటున్నాను

## జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందన్నా కు రాయికల్ కాంగ్రెస్ యూత్ పట్టణ అధ్యక్షుడు బత్తిని నాగరాజు సన్మానం



**రాయికల్ పట్టణం, నవంబర్ 23, ( రిపబ్లిక్ న్యూస్ )**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో నూతనంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నియామకమైన గాజంగి నందన్నను రాయికల్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని నాగరాజు ఘనంగాసన్మానించారుఈ కార్యక్రమంలో రాయికల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోర్నాపెల్లి లో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**రాయికల్ పట్టణం, నవంబర్ 23, ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణం కై పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణలతో భూమి పూజ కార్యక్రమం హంగా రంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కోల లక్ష్మి శ్రీనివాస్ గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో అన్ని కులాలు ఐక్యమత్యంతో గ్రామ అభివృద్ధికి అందరూ ముందు ఉండి సహకరించాలని అన్నారు ఇకనుంచి గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఏ కార్యక్రమం చేసిన ప్రతి కుల సంఘ పెద్దలను చర్చించి చేద్దామని మాట్లాడారు అట్లాగే స్థానిక శ్రీరామ ఆంజనేయ భక్తుడు చెన్నమనేని వరద రాజేశ్వరరావు దంపతులు రాస్తున్న రామకోటి గ్రంథాన్ని ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు స్థానిక నాయకులు వీడీసీ సభ్యులు అన్ని కుల సంఘాల పెద్దలు యువకులు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయికల్ మేదరవాడలో చిలివేరి రమేష్ గుండెపోటుతో మరణము

**రాయికల్ పట్టణం, నవంబర్ 23, ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం కేశవ్ నగర్ మ్యాదరివాడలో చిలువేరి రమేష్ 50 సంవత్సరాలు అతనికి ఇద్దరు భార్యలు ఒకరు చనిపోతే రెండో భార్యా ను చేసుకున్నాడు మొదటి భార్యకు ముగ్గురు పిల్లలు రెండో భార్యకు ఇద్దరు ఆడపిల్లలు చిలువేరి రమేష్ ఒక టాటా ఏసీ బండిని నడుపుకుంటూ జీవనము సాగిస్తాడు తన తండ్రి పై పెట్టుకున్న ఆశలన్నీ ఏమి లేక తన మరణం పట్ల పిల్లలు భార్య ఒంటరి అయిపోయింది తన తండ్రి లేక పిల్లలు ఎలా అని బాధపడుతున్నారు పెద్ద అమ్మాయి డిగ్రీ చిన్నమ్మాయి మోడల్ స్కూల్ ఇటిక్యాల్ ఇంటర్మీడియట్ చదువుతున్నది ఎవరైనా ఆర్థిక సాయం చేసి పిల్లలు చదివిపిస్తే బాగుండును రమేష్ మరణం పట్ల రాయికల్ మేదరివాడలో విషాదఛాయలు నెలకొన్నాయి

# వడ్లు ఆరబోసిన రైతులకు ఫారెస్ట్ అధికారుల నోటీసులు

**మల్లాపూర్ నవంబర్ 23 ( రిపబ్లిక్ న్యూస్ )**

మల్లాపూర్ మండల కేంద్రంలో మక్కలకు ఒక్క కొనుగోలు కేంద్రమే ఏర్పాటు చేయడంతో మండలంలో ఉన్న గ్రామల ప్రజలందరు మక్కలను మార్కెట్ యార్డుకు తీసుకురావడంతో అక్కడ స్థలం సరిపోకపోవడంతో రోడ్ల మీద ధాన్యం ఆరబోసారు.ఆ ధాన్యం కుప్ప పైనుండి ఇటీవల ఒక ఆర్టీసీ బస్సు వెళ్లడంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. మళ్లీ ఇప్పుడు వరి కోతలు కూడా ప్రారంభమవడంతో రైతులు వడ్లు కూడా తీసుకువస్తు ఉండటంతో స్థలం సరిపోవడం లేదని ఇటీవల మండల ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి ఖాళీగా ఉన్న ఫారెస్ట్ భూమిని వడ్లు ఆరబెట్టడం కోసం చదును చేయడంతో ఆ ఫారెస్ట్ స్థలంలో వడ్లు ఆరబోసిన రైతులకు మూడు రోజుల్లోగా వడ్లని తీసివేయాలని లేకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ అధికారులు రైతులకు నోటీసులు జారీ చేశారు. ఎన్నో గ్రామాల్లో ఫారెస్ట్ భూమి ఆక్రమంగా కబ్జాకు గురవుతుంటే కిమ్మనని అధికారులు కేవలం ధాన్యం ఆరబోసినందుకు రైతులకు నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉంది.

# కొత్తూరు సుబ్బరాయునికి 200 గ్రాముల వెండి పళ్లెం, 40 వేలు విరాళం.

-ఆలయ ఈవో యం.రామకృష్ణ.



**పాణ్యం,ప్రతినిధి నవంబర్ 23, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 200 గ్రాముల వెండి ప్లేటు, 40 వేల నగదును భక్తులు ఆదివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామకృష్ణ తెలిపారు. నంద్యాల పట్టణమునకు చెందిన కోమ మహేశ్వర్ కుటుంబ సభ్యులకు స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 200 గ్రాముల వెండి పళ్ళెం, అదేవిధంగా పాణ్యం మండలం భూపనపాడుకు చెందిన ఆవుల సుదర్శన్ 25 వేల రూపాయలు, హైదరాబాద్ పట్టణమునకు చెందిన జైనికల భారతి అనే భక్తురాలు 15 వేల రూపాయలు విరాళంగా సమర్పించారని వారికి ఆలయ మర్యాదలతో పూజలు నిర్వహించి ప్రసాదం అందజేశారు.

# మహిళా సాధికారతకు మరో అడుగు

### - ఆందోల్ డివిజన్‌లో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ





**ఆందోల్ నవంబర్ 23( రిపబ్లిక్ న్యూస్)**సంగారెడ్డి జిల్లా ఆందోల్ డివిజన్‌లోని సంగుపేట్ లక్ష్మీదేవి గార్డెన్‌లో ఇందిరా మహిళా శక్తి %-% మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి చీరల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. కోలాటాలతో మహిళలు స్వాగతం పలకగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ %౦% టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆందోల్, పుల్కల్, వట్పల్లి, చౌటకూరు మండలాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మీనా, జిల్లా సమైక్య సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. సిరిసిల్ల చేనేత కేంద్రంలో తయారైన నాణ్యమైన చీరలను పంపిణీ చేశారు.మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం పక్షాన ప్రతి ఆడబిడ్డకు అందిస్తున్న ఇందిరమ్మ చీర, మహిళా ఐక్యతకు ప్రతీక. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం మా ప్రభుత్వ లక్ష్యం. మహిళా సంఘాలు ఐక్యంగా ఉంటే ఆర్థిక ప్రగతి సాధ్యం అని అన్నారు.18 ఏళ్లు నిండిన ప్రతి మహిళను కొత్త సంఘాల్లో సభ్యులుగా చేర్చి, కొత్త సంఘాల ఏర్పాటుకు సమైక్య సభ్యులు సహకరించాలని సూచించారు తెల్ల రేషన్ కార్డ్ లో పేరున్న ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని సూచించారు

# దాతల సహాయంతో ఆలయ పునర్నిర్మాణం



**గొల్లపల్లి నవంబర్ 23 (రిపబ్లిక్ న్యూస్)**

గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా అధ్వాన్నంగా, నిరుపయోగంగా ఉన్న పెద్దన్న భీమన్న ఆలయాన్ని ఎవరు పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు, రాళ్లు రప్పలతో ఉన్న ఆ స్థలాన్ని శుభ్రం చేసి గ్రామంలోని కొందరు పెద్దమనుషుల సహాయంతో యువకులు ముందుకు వచ్చి ఆ పెద్దన్న భీమన్న గుడి నిర్మాణం చేస్తున్నారు. మళ్లీ కొత్తగా పునర్నిర్మించుకున్న గుడికి ఆ పెద్దన్న భీమన్న ఆశీస్సులతో దర్వాజా కూడా పెట్టడం జరిగింది. గ్రామ యువకులు చేస్తున్న ఆ గుడి నిర్మాణం పనుల పట్ల ఆ ఊరిలోని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రామోజీస్ ఫిలిం సిటీలో రాయికల్
# ప్రగతి విద్యాలయ విద్యార్థుల విహారయాత్ర!!

**రాయికల్ పట్టణం, నవంబర్ 23, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం ప్రగతి విద్యాలయ విద్యార్థులు శనివారం హైదరాబాదులోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన రామోజీ ఫిల్మ్ సిటీని సందర్శించారు విద్యా విహార యాత్రలో భాగంగా నిర్వహించిన ఈ పర్యటన విద్యార్థులకు వినోదంతో పాటు అనేక ప్రత్యేకమైన జ్ఞానాన్నీ అందించింది




ఉదయం పాఠశాల నుంచి బయలుదేరిన విద్యార్థులు ఫిల్మ్ సిటీకి చేరుకున్న అనంతరం అక్కడి సిబ్బంది స్వాగతం పలికారుపర్యటన సందర్భంగా విద్యార్థులు వివిధ సినిమా సెట్లు షూటింగ్ లొకేషన్లు థీమ్ పార్కులు స్టంట్ షోలు బర్డ్ పార్క్ బహుళ వినోద విభాగాలను ఆసక్తిగా వీక్షించారు ఒకే ప్రాంతంలో దేశ%-%విదేశాల నగరాల్లా రూపొందించిన సెట్లు భారీ రాజభవనాలు అడ్వెంచర్ జోన్లు విద్యార్థులను ఆకట్టుకున్నాయి సినిమా నిర్మాణంలో సాంకేతిక శాఖల పాత్ర, సెట్స్ డిజైన్, మేకప్, ఎడిటింగ్, కెమెరా వర్క్ వంటి అంశాలపై అక్కడి గైడ్లు వివరించిన తీరు విద్యార్థుల్లో కుతూహలం పెంచింది
అనేక సినిమాలు ఎలా నిర్మించబడతాయి ఒక సాధారణ కథ ఎలా పెద్ద తెరపై అద్భుత దృశ్యాలుగా మారుతుంది అనే విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకున్న విద్యార్థులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు మధ్యాహ్నం నిర్వహించిన లైవ్ షోలో చూపించిన స్టంట్ ప్రదర్శనలు యాక్షన్ సీన్ల నిర్మాణ విధానం విద్యార్థులను మరింత ఆకట్టుకుంది
విద్యార్థులకు తోడుగా వచ్చిన అధ్యాపకులు ఈ యాత్ర విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో కొత్త విషయాలపై అవగాహన పెంచడంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు మొత్తం పర్యటన విద్యార్థుల్లో సహకారం శ్రద్ధ పరిశీలనా శక్తి వంటి లక్షణాలను అభివృద్ధి చేసిందని అభిప్రాయపడ్డారువిద్యార్థులు కూడా ఈ ప్రయాణం తమకు చిరస్థాయిగా గుర్తుండిపోయే అనుభవమని వ్యాఖ్యానించారు పర్యటనను సమర్థవంతంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారుఈ విద్యా విహారం ద్వారా విద్యార్థుల్లో నూతన ఆలోచనలు రంగుల ప్రపంచమైన సినిమా నిర్మాణంపై ఆసక్తి మరింత పెరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ పేర్కొన్నారు ఈ విజ్ఞాన విహారయాత్ర లో 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ సంఘమిత్ర ఆధ్వర్యంలో
## కుంభాల శ్రీనివాస్ రెడ్డికి కార్యవర్గానికి సత్కారం



**రాయికల్ పట్టణం, నవంబర్ 23, ( పబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం గొనె కాపు రెడ్డి శివాజీ సంఘ కార్యవర్గాన్ని రాయికల్ శివాజీ విగ్రహం వద్ద సంఘమిత్ర ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డిని సాల్వాతో సత్కరించి పూల గుక్షం బిఆర్ఎస్ రాయికల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తురగా శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ నాయకుడు కొయ్యడి మహిపాల్ రెడ్డి సంఘమిత్ర అధ్యక్షుడు జిల్లాల సుదర్శన్ రెడ్డిలు ఇచ్చారు ఈ కార్యక్రమములో సంఘమిత్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## స్థానిక సంస్థ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ని
## గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం

**ఆందోల్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 23( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ నియోజకవర్గం కేంద్రమైన వట్ పల్లి మండలం కే రూరు గ్రామంలో గత స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇది పార్టీలు పోటీ చేసినప్పటికీ ఆ పార్టీ అభ్యర్థులు తమ తమ శక్తులను ప్రదర్శించినప్పటికీ ఆ గ్రామములో ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు ఎవరు అని గ్రామస్తుల మనుషులలో నుంచి వచ్చినటువంటి తీర్పుకు అనుగుణంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆ గ్రామంలో అదే పార్టీకి చెందిన మళ్లీ విజయం సాధిస్తాడని సంకేతాలు వినిపిస్తున్నాయి ఎందుకంటే గత ప్రభుత్వంలో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల విషయంలో నేరుగా ప్రజల వద్దకి పథకాలను అందించిన ప్రభుత్వముగా గుర్తించిన ప్రజలు మళ్లీ ఏ అభ్యర్థి నిలబడ్డ సరే గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి విజయం ఖాయమని సంకేతాలు వినిపిస్తున్నాయి

# జగిత్యాలలో కొత్త జిల్లా అధ్యక్షుడికి అభినందనలు

**రాయికల్ పట్టణం నవంబర్ 23,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో నూతన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులు అయిన సందర్భంగా అభినందన సభలో పాల్గొన్నారు రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమం లోమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూఆలస్యం అయిన కాంగ్రెస్ పార్టీ కష్టపడిన కార్యకర్తను గుర్తించి అవకాశం కల్పిస్తుంది అని చెప్పడానికి ఉదాహరణ మొదట లక్ష్మణ్ కుమార్ అనే నేను రెండు నందన్న కార్యకర్తగా జిల్లా అధ్యక్షుడిగా మంత్రిగా పార్టీ గుర్తించి అవకాశం కల్పించింది అని అన్నారుపెద్దలు జీవన్ రెడ్డి శ్రీధర్ బాబు నా భుజం తట్టి ముందుకు నడిపించారు జీవన్ రెడ్డి 2018 లో లక్ష్మణ్ కుమార్ కి టికెట్ ఇవ్వకపోతే నాకు కూడా వద్దు నేను కూడా పోటీ చేయను అని చెప్పారు ఏది మర్చిపోలేను అని అన్నారు నా సోదర కార్యకర్తలు అందరు నాకు అండగా నిలిచారు అని అన్నారు
ఇతనాలు ఫ్యాక్టరీ సంబంధించి నాతో పాటు జీవన్ రెడ్డి కూడా పోరాటం చేశారు అని అన్నారు
ఆనాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా ప్రజల పక్షాన నిలబడి పోరాడితే పోలీస్లు రోజుల తరపడి అరెస్ట్ చేశారు అని గుర్తు చేసుకున్నారుతెలంగాణ లో కేటీఆర్ హరీష్ రావు సైడ్ పాలిటిక్స్ చేస్తున్నారు అని అన్నారునేను జైల్లో జిమ్ చేస్తా సిక్స్ ప్యాక్ చేస్తా అన్నావు కదా పోయి జైల్లో సిక్స్ ప్యాక్ చేసుకో అని వాళ్ళను ఉద్దేశించి అన్నారురాష్ట్ర ప్రభుత్వం దోచుకతింటుంది దాచుకుంటుంది అని తప్పుడు ప్రచారం చేయకు అని హితావు పలికారు
ప్రజలు కర్ర కాల్చివాత పెట్టిన బుద్దిరాలేదఅని అన్నారుజూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారానికి వెళితే ప్రతి ఒక్కరు ఆప్యాయంగా పలకరించారు అన్న మేము రేవంత్ అన్న ఇచ్చే సన్నబియ్యం తింటున్నాం అని సంతోషంగా చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు రేషన్ కార్డు వచ్చింది ఉచిత విద్యుత్ వస్తుంది సన్నబియ్యం ఉచిత రవాణా పొందుతున్నాం అని మహిళలు సంతోషంగా చెప్పారు 10 సంవత్సరాలు పాలించిన మీరు ఎం చేశారు అని బిరాస పార్టీ వారిని ప్రశ్నించారురాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయడంకా మోగించాలి అని కార్యకర్తలాను ఉద్దేశి%శీ%చి అన్నారు ఈ సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూసీనియర్ కాంగ్రెస్ నాయకులుగా అనేక పర్యాయాలు కమిట్ మెంట్ తో నిబద్ధతతో




సేవలు అందించారు కాబట్టి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి బాధ్యత న%శీ%దన్నను వరించిందిప్రతి కార్యకర్త కష్టం నందన్నకు తెలుసు ఎవరు అసలు ఎవరు నకిలీ ఇట్టే కానిపెడ్తారు నందన్న ముందు ఎవరి ఆటలు సాగవు అని అన్నారుకార్యకర్తకు అన్యాయం జరుగుతే నందన్న ఉరుకోడు నా మాట కూడా వినడు అని అన్నారు
10 సంవత్సరాలు కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యం చేసి మళ్ళీ అభివృద్ధి ముసుగులో కాంగ్రెస్ పార్టీలో చేరి అదే దౌర్జన్యాలు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఉద్దేశించి అన్నారు 10 సంవత్సరాలు రాజ్యం చేశారు కదా ఎం అభివృద్ధి చేశారు 10 సంవత్సరాలు నిద్రపోయి ఇప్పుడు జనంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదారణ చూసి అభివృద్ధి ముసుగులో కాంగ్రెస్ పార్టీలో రాజ్యం ఎలుతామని ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు10 సంవత్సరాలు రోళ్లవాగు ప్రాజెక్టుకు షెటర్లు ఎందుకు బిగించలేదు15 రోజులలో మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో షెటర్లు బిగిస్తాం ఆనాడు ప్రతిపక్ష పార్టీ నేతలుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో బీర్పూర్ లో నిరసన దీక్ష చేపట్టి బీర్పూర్ ధర్మపురి ప్రాంతానికి నీరు విడుదల చేయించాం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల లోనే 30 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించాంకార్యకర్తలను కన్నబిడ్డగా చూసుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారుజగిత్యాల నియోజకవర్గంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం సహజం జగిత్యాల నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థలలో జగిత్యాల నియోజకవర్గం రాష్ట్రం లోని అగ్రగామిగా నిలుస్తుంది స్థానిక సంస్థలలో అత్యధిక సీట్లు గెలుచుకునే నియోజకవర్గం జగిత్యాల నియోజకవర్గం అని అన్నారురాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో స్థానిక సంస్థలలో జగిత్యాల జిల్లాలోనే అధిక స్థానాలను గెలుచుకునే విదంగా ముందుకు వెళ్తామని జీవన్ రెడ్డి అన్నారు

# జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గాజంగి నందయ్య నియామకం

**- రాయికల్ మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హర్షం**

**రాయికల్ పట్టణం,నవంబర్ 23, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పొలాసకు చెందిన గాజె%శీ%గి నందయ్యను కాంగ్రెస్ అధిష్టానవర్గం నియమించింది సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బిసి వర్గానికి చెందిన సర్పంచిగా ఎంపిటిసిగా ఆయన కుటుంబ సభ్యులు పదవులు చేపట్టిన గజంగి నందయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించారు గాజె%శీ%గి నందయ్య చేస్తున్నటువంటి సేవ కార్యక్రమాలు పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను తూచా తప్పకుండా నియమిఅనుసరిస్తున్న విధానాన్ని ఏ కార్యకర్తకు ఇబ్బంది వచ్చిన వెంటనే స్పందించి ఆ కార్యకర్త యొక్క కుటుంబానికి అండదండలుగా ఉంటూ మేమున్నాము మేము వెనకాల అంటూ ధైర్యం ఇస్తూ అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడంలో జగిత్యాల జిల్లాలోని మొదటి స్థానంలో ఉన్నటువంటి పార్టీ సీనియర్ నాయకుడుగా గుర్తింపు తెచ్చుకొని అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉండి పార్టీలో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీ కార్యనిర్వహణ క్రమంలో జగిత్యాల జిల్లాలోని అనేకమంది ప్రజల మనసుల్లో నిలిచిపోయిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్న



గాజె%శీ%గి నందయ్య జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించడం గర్వ కారణంగా చూస్తూ కాంగ్రెస్ పార్టీ ఆయనపై ఎంతో బాధ్యతతో కూడినటువంటి పదవిని అప్పగించి పార్టీని ముందుకు తీసుకపోవడంలో మరింత కృషి చేయాలని దృఢ సంకల్పంతో పార్టీ అధిష్టానం ఆలోచన చేసి ఈ పదవి కట్టబెట్టింది అధ్యక్షునిగా గాజంగి నందయ్య నియామకం పట్ల రాయికల్ మండల కాంగ్రెస్ మాజీ సర్పంచ్ ఎద్ద%శీ%డి భూమరెడ్డి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గన్నవరం ప్రభాకర్ పడిగల రవీందర్ రెడ్డి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్ మైనార్టీ నాయకులు మహమ్మద్ షంషేర్ రాయికల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల రమేష్ కాంగ్రెస్ జిల్లా యూవజన నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి ముటపల్లి ఏలేటి రాజేందర్రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపీ రాజ రెడ్డి రాకేష్ నాయక్ మున్ను జిల్లా యూవజన జనరల్ సెక్రెటరీ షాకీర్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివకుమార్ మండ రమేష్ రాయికల్ పట్టణ ఏడో వార్డు కాంగ్రెస్ నాయకులు దువ్వాక రాజిరెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు జగిత్యాల జిల్లా ప్రజలు హార్షం వెలిబచ్చారు

# నరేష్ జాదవ్ కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

**చిలుకూరి రామచంద్ర రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించిన నసమర్పించిన నరేష్ జాదవ్.**

**ఆదిలాబాద్ జిల్లా మొత్తంలో కాంగ్రెస్ పార్టీని పునర్నిర్మిస్థాను. - క్రొత్త పాత తేడా లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాము.**







**ఆదిలాబాద్ 23 నవంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్ష పదవిలో నరేష్ యాదవ్ నియామకం జరగడంతో, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు.నేరడిగొండ టోల్ ప్లాజా నుండి ఆదిలాబాద్ వరకు బైక్ మరియు కార్లతో ర్యాలీ నిర్వహించారు. నేరడిగొండ, ఇచ్చోడ, గుడిహత్నూర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శాలువాతో సన్మానించి ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం చిలుకూరి రామచంద్రారెడ్డి గారి నివాసంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో నరేష్ జాదవ్ మాట్లాడుతూ నా ముందున్న రెండు సవాళ్లను నేను ఎదుర్కోవాల్సి వస్తుంది. మొదటగా పార్టీ సంస్థ గత నిర్మాణం బలోపేతం చేయడం. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు తగాదాలు లేకుండా అందరినీ సమన్వయం చేయడం నా ముందున్న కర్తవ్యం అని, అలాగే చిలుకూరి రామచంద్ర రెడ్డి ఆశయాలను నెరవేర్చడం ఆయన చూపించిన బాటలో నడుస్తానని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రియాశీలక జనసైనికుల కుటుంబాలకు జెనసేన అండగా

## : 220 కుటుంబాలకు 11 కోట్లు చెక్కుల పంపిణీ

**ఎన్టీఆర్ జిల్లా మంగళగిరి, నవంబర్ 23: (రిపబ్లిక్ న్యూస్)**
జనసేన పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన క్రియా శీలక జనసైనికుల కుటుంబాలకు అండగా నిలుస్తూ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని ఆదివారం అమలు చేశారు. మంగళగిరిలోని అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో 220 కుటుంబా లకు ఒక్కోట్టి ?5 లక్షల చొప్పున మొత్తం ?11 కోట్లు పరిహార చెక్కులను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నందిగామ నియోజక వర్గ సమన్వయకర్త, దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం బోర్డు సభ్యులు తంబళ్లపల్లి రమాదేవి మాట్లాడుతూ
"పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త, వారి కుటుంబానికి అండగా ఉండాలన్నదే జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యం. ఆయన ఆదేశాల మేరకు క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమాన్ని చేపట్టి ఆదివారం మరో 220 కుటుంబాలకు భరోసా



కల్పించగలిగాం" అని తెలిపారు. నందిగామ నియోజక వర్గంలోని కీసర గ్రామానికి చెందిన ఆకుల పూర్ణచంద్రరావు, పాత బెల్లంకొండ వారి పల్లి గ్రామానికి చెందిన సాలూరి దేవయ్య కుటుంబాలకు కూడా రమాదేవి రూ.5 లక్షల చెక్కులను అందజేశారు.
కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు, %APTIDCO% చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, %MSME% కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు, లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ చైర్మన్ షేక్ రియాజ్, %APMSIDC% చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు,



ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను తదితర నాయకులు హాజరయ్యారు.



# కమనీయంగా తోపుదుర్తి వారి వివాహ వేడుకలు

## వివాహ వేడుకలకు హాజరైన మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి







**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 23,(రిపబ్లిక్ న్యూస్):** రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు. రాప్తాడు జాతీయ రహదారి సమీపంలో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు మోక్షిత విష్ణుప్రియా రెడ్డి, తేజేష్ రెడ్డిలకు వివాహ శుభాకాంక్షలు తెలిపి వైయస్ జగన్ ఆశీర్వదించారు. జాతీయ రహదారి వద్ద కార్యకర్తలు నాయకులతో వైయస్ జగన్మోహన్ రెడ్డి కరచాలనం చేశారు. అభివాదం చేసుకుంటూ ప్రదర్శన కొనసాగింది. వేలాదిమంది ఈ వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వైకాపా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, వైకాపా అగ్ర నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో రాప్తాడు మండలం లింగానపల్లి వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్ లో దిగారు. అక్కడకే నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జగన్ తో మాట్లాడడానికి ఎగబడ్డారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నారు.







## సిద్ధం సభను గుర్తుచేసిన జగన్ జన ప్రభంజనం

తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలకు వచ్చిన జగన్మోహన్ రెడ్డికి సిద్ధం సభ తలపించేలా జన ప్రభంజనం నీరాజనాలు పట్టారు. జనసంద్రం మధ్య మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ ముందుకెళ్లింది. అభిమానులు కార్యకర్తలు కేకలు, ఈలలు వేస్తూ జై జగన్ , జై జగన్, సీఎం సీఎం అంటూ తండోపతండాలుగా ఆయన వెంట సాగారు. జనం జనం ప్రభంజనం, జగనన్న ప్రభంజనం.



# ‘నాసిన్’ కేంద్రంలో ట్రైనీల ఇంటరాక్షన్ ప్రోగ్రామ్...

**ఉపరాష్ట్రపతితో కలిసి హాజరైన మంత్రి లోకేశ్**

**పాలసముద్రం నాసిన్ కేంద్రంలో ఉపరాష్ట్రపతి, మంత్రి లోకేశ్ పర్యటన**

**వికసిత్ భారత్ నిర్మాణంలో సివిల్ సర్వెంట్లదే కీలకపాత్రన్న ఉపరాష్ట్రపతి**

**పన్ను ఎగవేతదారులను కఠినంగా అరికట్టాలని అధికారులకు సూచన**

**జీఎస్టీని చరిత్రాత్మక సంస్కరణగా అభివర్ణించిన సీపీ రాధాకృష్ణన్**

**బృంద స్ఫూర్తితో పనిచేయాలని యువ అధికారులకు దిశానిర్దేశం**

**శ్రీ సత్యసాయి , గోరంట్ల నవంబర్ 23,(రిపబ్లిక్ న్యూస్):** శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ కేంద్రంలో సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీలతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో కలిసి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ అధికారులను ఉద్దేశించి ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ, ‘వికసిత్ భారత్’ నిర్మాణంలో సివిల్ సర్వెంట్లు కీలకపాత్ర పోషించాలని, దేశాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.జీఎస్టీని ఒక చరిత్రాత్మక సంస్కరణగా అభివర్ణించిన ఆయన, ఇది భారత పరోక్ష పన్నుల వ్యవస్థను ఎంతో సరళీకృతం చేసిందన్నారు. పన్ను ఎగవేతదారులను కఠినంగా అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. సమాజ ప్రయోజనాల కోసం రూపొందించిన చట్టాలను కచ్చితంగా అమలు చేసినప్పుడే వాటి ఫలాలు ప్రజలకు



అందుతాయని తెలిపారు. అధికారులు వ్యక్తిగత ప్రతిభ కంటే బృంద ప్రతిభకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమష్టి కృషితోనే గొప్ప లక్ష్యాలను సాధించగలమని అన్నారు.నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి ‘iGOT కర్మయోగి’ ప్లాట్‌ఫాం ఒక అద్భుతమైన వేదిక అని ప్రశంసించారు. వేగంగా మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవ్వాలని, నూతన సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని యువ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2024లో ఈ నాసిన్ ప్రాంగణాన్ని ప్రారంభించిన విషయాన్ని ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. అప్పటి నుంచి ఈ కేంద్రం కస్టమ్స్, జీఎస్టీ పరిపాలనలో దేశంలోనే ఒక ప్రముఖ శిక్షణా సంస్థగా మారిందని కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి దార్శనిక నాయకుల వల్లే బలమైన, ఆత్మనిర్భర్ భారత్‌కు పునాదులు పడ్డాయని, వారి స్ఫూర్తితో అధికారులు ముందుకు సాగాలని అన్నారు.